

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 175 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 3 నవంబర్ 2025 | వెల : 4/-

# దమ్ముంటే ఆ పథకం ఆపండి

- సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్
- సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం
- మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
- ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
- రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య



జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో - మిగతా3లో



## పాకిస్థాన్‌లో బాంబులు పేలితే కాంగ్రెస్ ఫ్యామిలీకి నిద్ర ఉండదు

- ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ పార్టీ ఇంకా కోలుకోలేకపోయాయి
- 'జంగల్‌రాజ్'ను బీహార్ ప్రజలు మర్చిపోలేదు
- ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారు
- మహా కుంభమేళాను ఇరుపార్టీల నేతలు అవమానించారు
- ఓ కాంగ్రెస్ నేత ఛట్ పూజను అపహాస్యం చేశారు

# జూబ్లీహిల్స్ అగ్ని పరీక్షే



- రేసు మొదలైంది: ముగ్గురు నేతలు, ఒక విజేత!
- హస్తవాసి పెరిగేనా.. కారు పరుగెత్తేనా.. కమలం వికసించేనా?
- జూబ్లీహిల్స్‌లో ఆ మూడు పార్టీలకూ గెలుపు ప్రతిష్టాత్మకం
- సర్వశక్తులూ ఒడ్డుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- ప్రభావం చూపనున్న బలాలు.. బలహీనతలు
- విజయం తమదేనన్న ధీమాలో ప్రధాన పక్షాలు

హైదరాబాద్

నగరంలోని 'జూబ్లీహిల్స్' ఉప ఎన్నిక ప్రధాన రాజకీయ పక్షాలకు అగ్ని పరీక్షగా మారింది. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు గెలుపు కోసం అవసరమయ్యే అన్ని అస్త్రాలను ప్రయోగిస్తూ సర్వశక్తులొడ్డుతున్నాయి. అధికార కాంగ్రెస్ అభివృద్ధి మంత్రం, బీసీ కార్డు, సినీ కార్మికుల సంక్షేమం, మైనారిటీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వడం వంటివి కాగా.. బీఆర్ఎస్ సానుభూతి, మూడు పర్యాయాలుగా ప్రాతినిధ్యం, ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారంటీల - మిగతా3లో



# ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం

- సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్
- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన సీఎంఎస్033- 5 రాకెట్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో
- మరో ఘనత సాధించిందన్న ఇస్రో చైర్మన్..!



## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ

- బీహార్‌లోని బెగుసరాయ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ
- మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా
- స్వయంగా నీటిలోకి దిగి మత్స్యకారులతో కలిసి వల లాగిన వైనం
- మత్స్యకారుల కఠోర శ్రమ, అభిరుచి స్ఫూర్తిదాయకమన్న రాహుల్
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారులు కీలక భాగమని వెల్లడి
- వారి హక్కుల కోసం ప్రతి అడుగులోనూ అండగా ఉంటానని హామీ

# పాఠశాలల్లో ఏఐపై తరగతులు

- డిజిటల్ విధానంలో అభ్యసన సామర్థ్యాల పెంపు
- వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాఠ్యాంశాలు
- ఉపాధ్యాయులకు ఇటీవల ఎస్ఈఆర్టీలో శిక్షణ
- మండలానికి ఒక పాఠశాల ఎంపిక చేసి అమలు
- ఒక్కో స్టూడెంట్ ఎంత వరకు నేర్చుకుంటున్నాడనే దానిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే కంప్యూటర్ విద్యపై కనీస సామర్థ్యాలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందుకు విద్యాశాఖ ఎంపిక చేసిన పాఠశాలల్లో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పై తరగతులు నిర్వహిస్తోంది. మండలానికి ఒక పాఠశాల ఎంపిక చేసి అమలు పరుస్తోంది. ఇవే పాఠశాలల్లో తాజాగా రోజువారీ తరగతులకు భిన్నంగా ఎక్స్ఎల్ (ఎక్స్ట్రా లెర్నింగ్ ప్రోగ్రాం) ద్వారా వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించింది. ఒక్కో స్టూడెంట్ ఎంత వరకు నేర్చుకుంటున్నాడనే దానిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. తెలుగు, ఆంగ్లం, గణితం తదితర సబ్జెక్టుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందిస్తున్నారు. వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి : కరీంనగర్ జిల్లాలో 21 పాఠశాలల్లో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పై విద్యాబోధన జరుగుతోంది. 3, 4, 5వ తరగతి స్టూడెంట్స్‌కు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ఫార్మటివ్ పరీక్ష ఆధారంగా ఏ, బీ, సీ గ్రూపులుగా విభజిస్తున్నారు. బీ, సీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎక్స్ఎల్ - మిగతా3లో



# షాద్‌నగర్‌లో తీవ్ర ఉద్రిక్తత

- మహిళా కానిస్టేబుల్‌పై విద్యార్థినుల దాడి
- ప్రిన్సిపల్ వేధింపులపై విద్యార్థినుల ఆందోళన
- షాద్‌నగర్ చౌరస్తాలో ధర్నాతో ఉద్రిక్తత
- మహిళా కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్న విద్యార్థినులు
- పోలీసులు, విద్యార్థినుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట
- కలెక్టర్ వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టీకరణ
- కొందరు విద్యార్థినులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు చేపట్టిన ఆందోళన ఘర్షణకు దారితీసింది. ప్రిన్సిపల్ అక్రమాలకు పాల్పడుతున్నారని, తమను వేధిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు పట్టణ చౌరస్తాలో ధర్నాకు దిగారు. ఈ క్రమంలో ఆందోళనను అదుపు చేసేందుకు యత్నించిన ఓ మహిళా కానిస్టేబుల్‌పై విద్యార్థినులు దాడి చేశారు. వివరాల్లోకి వెళితే, కళాశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థినులు - మిగతా3లో




## హింసను సహించే ప్రసక్తే లేదు

- బిహార్ ఘటనపై ఈసీ
- రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ నిర్వహిస్తాం
- ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనాలని బిహార్ ఓటర్లకు విజ్ఞప్తి
- 'బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక ఘటనలను సహించే ప్రసక్తే లేదు.

# పాకిస్థాన్‌లో బాంబులు పేలితే కాంగ్రెస్ ఫ్యామిలీకి నిద్ర ఉండదు

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగిన ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ పార్టీ ఇంకా కోలుకోలేకపోయాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. ఆ ఆపరేషన్ సమయంలో దాయాది దేశంలో ఉగ్రస్థావరాలపై బాంబులు పడుతుంటే.. ఇక్కడ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపిందని విమర్శించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆరాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. 'జంగల్‌రాజ్'ను బీహార్ ప్రజలు మర్చిపోలేదని, ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారని విమర్శించారు. ఆర్జేడీకి అనుకూలంగా సీఎం అభ్యర్థిని ప్రకటించాలని కాంగ్రెస్ అనుకోలేదని, తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంగీకరించేందుకు హస్తం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా లేదని, కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కుపెట్టి



మరీ ఆర్జేడీ ఆ అవకాశాన్ని దక్కించుకుందని ఆరోపించారు. ఎన్నికల అనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారని మోదీ చెప్పారు. మహా కుంభమేళాను ఇరుపార్టీల నేతలు అవమానించారని, ఓ కాంగ్రెస్ నేత ఛఠ్ పూజను అపహాస్యం చేశారని, ఇకపై ఎవరూ అలా చేసేందుకు ధైర్యం చేయలేనంతగా గుణపాఠం నేర్పాలి ఓటర్లను కోరారు. జాతీయ భద్రతకు, సైన్యానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. వన్ ర్యాంక్ వన్ పెన్షన్‌ను అమలు చేస్తున్నామని, జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశామని చెప్పారు. ఉగ్రవాదులను వారి గడ్డపైనే శిక్షించాలని ప్రతిజ్ఞ చేశామని, ఆపరేషన్ సిందూర్ రూపంలో దాన్ని నెరవేర్చామని ప్రధాని అన్నారు. పొరుగు దేశంలోని ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నప్పుడు కాంగ్రెస్ రాజకుటుంబానికి నిద్ర కరవైందని విమర్శించారు. ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసను ప్రస్తావిస్తూ.. 1984లో దాదాపు ఇదే సమయంలో ఢిల్లీలో సిక్కులను ఊచకోత కోశారని, ఆ మారణహోమం విషయంలో కాంగ్రెస్ ఇంకా క్షమాపణ చెప్పలేదని, దోషులను ప్రోత్సహిస్తోందని అన్నారు.

# తొలిసారి అమెరికాకు సిరియా అధ్యక్షుడు!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ షరా మధ్య భేటీ ముహూర్తం ఖరారైంది. నవంబర్ 10వ తేదీన డొనాల్డ్ ట్రంప్‌ను సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అల్ షరా వాషింగ్టన్‌లో కలవనున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. సిరియా అధ్యక్షుడు అధికారికంగా అమెరికా రాజధాని వాషింగ్టన్‌కు రావడం ఇదే తొలిసారి. అంతకుముందు ఎప్పుడూ సిరియా అధ్యక్షుడికి అమెరికా నుంచి అధికారిక ఆహ్వానం అందలేదు. దీనికి కారణం వారి మధ్య ఉన్న శత్రుత్వమే. ఇరుదేశాల మధ్య గతంలో అగ్గిపుల్ల వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు దేశాల మధ్య శాంతి ఒప్పందాలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. దీనిలో భాగంగానే తమ శత్రు దేశమైన సిరియాకు ఆహ్వానం పంపినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో అమెరికా-సిరియాల సంబంధాలు తీవ్ర ఉద్రిక్తంగా ఉండేవి. సిరియాలోని అంతర్గత యుద్ధం, ఉగ్రవాద సంస్థల ప్రాబల్యం, మానవ హక్కుల ఉల్లంఘనలకు సిరియా పాల్పడుతోందని అమెరికా విమర్శలు చేస్తూ వచ్చింది. ఆ క్రమంలోనే ఆ దేశంపై కఠినపై ఆంక్షలు విధించింది అమెరికా. అయితే తాజా పరిస్థితుల నేపథ్యంలో సిరియాను తమ దారికి తెచ్చుకోవాలనే యోచనలో ఉన్నారు ట్రంప్. అందులో భాగంగానే సిరియా అధ్యక్ష పదవిలో ఉన్న అల్ షరాకు ఆహ్వానం వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ భేటీపై



ప్రపంచ దేశాలు దృష్టి సారించాయి. ప్రధానంగా ఇజ్రాయిల్, ఇరాన్, రష్యా వంటి తదితర దేశాలు ఈ భేటీని నిశితంగా గమనించే అవకాశం ఉంది.

**25 ఏళ్లలో తొలిసారి..**

ఈ ఏడాది మే నెలలో సౌదీ అరేబియాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్-షారా భేటీ అయ్యారు. ఇది 25 ఏళ్లలో అమెరికా, సిరియాల మధ్య జరిగిన మొదటి సమావేశం. ఈ సమావేశం తరువాత సిరియాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు ట్రంప్.

# ఘర్షణలతో బిజీగా ఉంచాలనేది భారత్ వ్యూహం

భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనలు చేసింది. అఫ్గాన్‌తో ఘర్షణల నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్‌పై నిందలు మోపారు. ఘర్షణలతో తమను బిజీగా ఉంచాలనే వ్యూహాలను భారత్ అనుసరిస్తోందని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆరోపించారు. అఫ్గాన్ తో ఘర్షణల విషయంపై ఖవాజా పదే పదే భారత్‌పై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. అఫ్గాన్‌తో తాజా ఘర్షణలు ఆపేందుకు ఖతార్, తుర్కియే చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని ఖవాజా అన్నారు. అయితే, తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. అఫ్గాన్ ఘర్షణలు, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచి భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపించారు. దీనికి సంబంధించి తమ



వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటిని బయటపెడతామన్నారు. ఇంతకు ముందు కూడా భారత్ తరఫున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తోందంటూ ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తమ దేశంలో అఫ్గాన్ వాసులు అక్రమంగా ఉండటాన్ని పాక్ అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తిందని ఆసిఫ్ పేర్కొన్నారు. అఫ్గాన్ నుంచి ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే.. దానికి ఆ దేశమే జవాబుదారీగా ఉంచే నిబంధనలు చర్చల్లో ఉన్నాయన్నారు. తమవైపు నుంచి ఎలాంటి శత్రు కార్యకలాపాలు జరగడం లేదన్నారు. అఫ్గానే కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణ కొనసాగింపునకు రెండు దేశాలు ఇటీవల అంగీకరించాయి. వీటి మధ్య సయోధ్య కుదిర్చేందుకు తుర్కియే, ఖతార్‌లు ప్రయత్నిస్తున్నాయి. నవంబరు 6న ఇరుదేశాల మధ్య మరోసారి చర్చలు జరగనున్నాయి.

# హెజ్‌బొల్లాకు మరో ఎదురు దెబ్బ

**జెరూసలేం:** హెజ్‌బొల్లా ,హమాస్‌లపై ఇజ్రాయెల్ జరుపుతున్న భీకర దాడులతో పశ్చిమాసియా రగులుతూనే ఉంది. ఇప్పటికే ఈ మిలిటెంట్ సంస్థల అగ్రనేతలను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. ఈక్రమంలోనే హెజ్‌బొల్లాకు చెందిన రద్వాన్ ఫోర్స్‌పై ఐడీఎఫ్ దాడికి దిగింది. ఈ దాడిలో రద్వాన్ ఫోర్స్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఒకరు హెజ్‌బొల్లాకు ఆయుధాల సరఫరా, ఉగ్రవాద మౌలిక సదుపాయాల పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించినట్టు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ దాడి శనివారం రాత్రి రమాన్ ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ ఉత్తర కమాండ్ ఆధ్వర్యంలో వైమానిక దళాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. రద్వాన్ ఫోర్స్ ఉగ్రవాదుల్ని మట్టుబెట్టాయి. ఐడీఎఫ్ ఆపరేషన్‌పై ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి యోవ్ గాలాంట్ స్పందించారు. హెజ్‌బొల్లా నిప్పుతో చెలగాటం ఆడుతోంది. వారు మమ్మల్ని రెచ్చగొడుతున్నారు. గత ఒప్పందం ప్రకారం, కాల్పుల విరమణ జరగాలి. హెజ్‌బొల్లా తన ఆయుధాలను సమర్పించి, దక్షిణ లెబనాన్ నుంచి వెనక్కి వెళ్లిపోవాలని లెబనాన్ ప్రభుత్వం ఆదేశించింది. కానీ ఆ సంస్థ అలాచేయడం లేదు. కాల్పులకు తెగబడుతోంది. దీనికి ప్రతిగా మేము మా దాడులను కొనసాగిస్తాం. అవసరమైతే మరింత



ముమ్మరంగా స్పందిస్తాం. ఇజ్రాయెల్ తన భద్రతా చర్యలను గరిష్ట స్థాయిలో కొనసాగిస్తుంది. ఉత్తర ప్రాంత నివాసితులకు ముప్పు కలిగించే ప్రయత్నాలను మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము' అని ఆయన హెచ్చరించారు

## సూపర్ మార్కెట్‌లో భారీ పేలుడు.. 23 మంది మృతి

మెక్సికోలోని ఓ సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు సంభవిం చింది. ఈ ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. 12 మంది గాయపడ్డారు. శనివారం హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్‌మార్కెట్‌లో ఈ ఘటన జరిగింది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో ఈ ఘటనను ధ్రువీకరించారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడారు. ఇది చాలా బాధాకరమైన ఘటన అని.. ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ఎక్స్



ద్వారా దీనిపై స్పందించారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సోతో మాట్లాడినట్లు తెలిపారు. సహాయక చర్యల కోసం రెస్క్యూ సిబ్బందిని పంపించాలని అంతర్గత వ్యవహారాల కార్యదర్శి రోసా ఐసెలా రోడ్రిగ్జ్‌ను ఆదేశించినట్లు తెలిపారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రయోగించిన సీఎంఎస్03 ప్రయోగం విజయవంతమైంది. బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. సీఎంఎస్-03 సమాచార ఉపగ్రహం బరువు 4410 కిలోలు. ఇప్పటి వరకు భారత్ ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో అన్నింటికంటే ఇదే అతిపెద్దది కావడం విశేషం. ఏపీలోని శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు రాకెట్‌ను ఇస్రో నింగిలోకి పంపింది. దాదాపు అరగంటకుపైగా ప్రయోగించిన రాకెట్ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టినట్లుగా ఇస్రో ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రయోగం విజయవంతం అవడంపై ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ శాస్త్రవేత్తలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉందన్నారు. విజయంలో కీలకపాత్ర పోషించిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించిందని తెలిపారు. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషితోనే ఇదంతా సాధ్యమైందని పేర్కొన్నారు. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంలో దిగడంతో ఎల్‌వీఎం3 భారత్‌కు కీర్తిని తెచ్చిపెట్టిందని.. నేడు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా మళ్లీ విజయాన్ని సాధించిందన్నారు. ఈ మిషన్ కోసం రాకెట్ పనితీరుతో పాటు పేలోడ్ సామర్థ్యాన్ని పెంచాల్సి వచ్చిందన్నారు. ఈ శాటిలైట్ మల్టీబ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహమని.. దాదాపు 15 సంవత్సరాలు సేవలు అందించేలా రూపొందించామన్నారు. ఈ ఉపగ్రహం సరికొత్త సాంకేతిక టెక్నాలజీతో రూపొందించామన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు అద్భుతమైన ఉదాహరణ అని.. ఆత్మనిర్భర్ దిశగా ఇస్రో అడుగులు వేస్తోందని చెప్పారు. అన్నారు. కీలకమైన, సంక్లిష్టమైన ఉపగ్రహాన్ని తయారు చేసిన శాస్త్రవేత్తలు, సిబ్బంది బృందాన్ని తెలుపుతున్నానన్నారు. ప్రయోగ సమయంలో కఠినమైన, సవాల్‌తో కూడుకున్నదని.. వాతావరణం అంతగా సహకరించలేదన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ అభినందించేందుకు ఉన్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నానన్నారు.

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓ కొత్త పాత్రలో కనిపించారు. బెగుసరాయ్‌లో మత్స్యకారులతో సమావేశమైన ఆయన, కేవలం వారి సమస్యలు వినడానికే పరిమితం కాలేదు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. వీఐపీ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీతో కలిసి రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన అనుభవాలను పంచుకుంటూ, "ఈ రోజు బెగుసరాయ్‌లోని మత్స్యకార సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉంది. వారి పని ఎంత ఆసక్తికరంగా ఉంటుందో, దానితో ముడిపడి ఉన్న సమస్యలు, పోరాటాలు కూడా అంతే తీవ్రమైనవి" అని పేర్కొన్నారు. "ప్రతికూల పరిస్థితుల్లోనూ వారి కఠోర శ్రమ, అభిరుచి, వ్యాపారంపై వారికి ఉన్న లోతైన అవగాహన ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించింది" అని రాహుల్ గాంధీ వివరించారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారి హక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## హింసను సహించే ప్రసక్తే లేదు



బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఇటీవల జన్ సురాజ్ కార్యకర్త హత్యకు గురైన ఘటన నేపథ్యంలో ఎన్నికల సంఘం స్పందించింది. హింసను సహించేది లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనాలని బిహార్ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. "బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక ఘటనలను సహించే ప్రసక్తే లేదు. శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం. ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లందరికీ అవకాశం లభిస్తుంది. శాంతి భద్రతల నడుమ పోలింగ్ జరుగుతుంది" అని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. కాన్పూర్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఎన్నికల యంత్రాంగం సంసిద్ధతపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. రిటర్నింగ్ అధికారులు, కలెక్టర్లు, ఎస్పీ, ఎన్నికల పరిశీలకులు, భద్రతా సిబ్బంది మొత్తం సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

**విదేశీ రాయబారులు పరిశీలన..**

దేశంలో ఎన్నికల ప్రక్రియ, భాజపా ఎన్నికల ప్రచారం తీరును పరిశీలించేందుకు పలు దేశాలకు చెందిన రాయబారుల బృందం బిహార్‌లో పర్యటిస్తోంది. జపాన్, బ్రిటన్, ఇండోనేసియా, డెన్మార్క్, ఆస్ట్రేలియా, భూటాన్, దక్షిణాఫ్రికా దేశాల రాయబారులు ఈ బృందంలో ఉన్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియను తెలుసుకోవడంతోపాటు సీనియర్ పార్టీ నేతలు, ఓటర్లతోనూ భేటీ అవనున్నట్లు సమాచారం. గతంలో గుజరాత్, హిమాచ్ ప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల సమయాల్లోనూ విదేశీ రాయబారుల బృందాలు ఆయా రాష్ట్రాల్లో సందర్శించాయి. ఇదిలాఉంటే, బిహార్‌లో 243 అసెంబ్లీ స్థానాలకు గాను రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. తొలిదశ నవంబర్ 6, రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుంది.

# జూబ్లీహిల్స్ అగ్ని పరీక్షే

-మొదటిపేజీ తరువాయి

బాకీ కార్డు, ప్రత్యర్థుల కుటుంబ నేపథ్యం తమకు కలిసి వచ్చే అంశాలుగా భావిస్తోంది. బీజేపీ హిందూత్వ ఎజెండా, ప్రభుత్వ వైఫల్యాలను ప్రధాన ప్రచారాస్త్రాలుగా మల్చుకుంటోంది. మూడు పక్షాలూ హేమాహేమీలను ఎన్నికల ప్రచారంలో దింపడంతో మాటల తూటాలు రాజకీయ అగ్గి రాజేస్తున్నాయి. ఆయా పార్టీల గెలుపోటములపై బలాలతో పాటు బలహీనతలు ప్రభావం చూపనున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**కాంగ్రెస్‌కు అనుకూల అంశాలు**

రాష్ట్రంలో అధికారంలో ఉండటం, కేవలం రెండు నెలల్లో రూ.150 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులు, రాష్ట్ర మంత్రి వర్గంలో మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన అజహరుద్దీన్‌కు మంత్రివర్గంలో అవకాశం కల్పించడం, పార్టీ అభ్యరిత్వం ఎంపికలో బీసీ కార్డు ప్రయోగం. ఎన్నికల బరిలో దిగిన యువనేత నవీన్ యాదవ్‌కు వ్యక్తిగత పరిచయాలు, మజ్లిస్, వాపపక్షాలు, టీజేసీ, సినీ కార్మికులు, బీసీ సంఘాల మద్దతు, సీఎంతో పాటు ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు ఫోకస్ పెట్టడం. గత 12 ఏళ్లుగా సిట్టింగ్ ఎమ్మెల్యే వైఫల్యాలు. ప్రతికూల అంశాలు: నియోజకవర్గంలో సంస్థాగత పట్టుతో పాటు స్థానిక ప్రాతినిధ్యం లేకపోవడం, పార్టీలలోని కొత్త, పాత కేడర్‌లో అంతర్గత కుమ్ములాటలు, కొరవడిన సమన్వయం, నవీన్ యాదవ్ కుటుంబ నేపథ్యం, దివంగత మాగంటి గోపీనాథ్ మూడు పర్యాయాల పాటు ప్రాతినిధ్యం వహించడం. బీఆర్ఎస్‌కు గట్టి కేడర్, గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యర్థుల ప్రచారం తదితర అంశాలు ప్రభావం చూపనున్నాయి.

**బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అంశాలు..**

సానుభూతి గత మూడు పర్యాయాల పాటు ప్రాతినిధ్యం, సంస్థాగతంగా గట్టి ఓటు బ్యాంక్, స్థానిక ప్రాతినిధ్యం,




ముస్లిం మైనారిటీల్లో పట్టున్న సోషల్ వర్కర్ పార్టీలో చేరడం, ఎన్నికల ప్రచార భారాన్ని మొత్తాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన భుజస్కంధాలపై వేసుకోవడం, గత రెండేళ్లలో ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారంటీల బాకీ కార్డు. ప్రతికూల అంశాలు: అధికారంలో లేకపోవడం, పలువురు ముఖ్య నేతలు, కార్పొరేటర్లు పార్టీ ఫిరాయించడం, అధికారంలో ఉన్నప్పుడు మిత్రపక్షమైన మజ్లిస్ కాంగ్రెస్ పంచన చేరడం. తాజాగా అధికార కాంగ్రెస్ అభివృద్ధి మంత్రం, ప్రత్యర్థి యువకుడు కావడంతో పాటు వ్యక్తిగత పరిచయాలు అధికంగా ఉండటం.

**కమలం పార్టీకి అనుకూల అంశాలు**

హిందూత్వ ఎజెండా. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్మిషా. కేంద్రంలో అధికారంలో ఉండటం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మాజీ మజ్లిస్ నేత కావడం, మజ్లిస్ బేషరతుగా మద్దతు ఇవ్వడం, టీడీపీ, జనసేన పార్టీల మద్దతు. అభ్యర్థి దీపక్ రెడ్డికి విరివిగా వ్యక్తిగత పరిచయాలు ఉండటం ప్రతికూల అంశాలు: సంస్థాగతంగా బలహీనంగా ఉండటం. స్థానిక ప్రాతినిధ్యం లేకపోవడం. బీజేపీ పోటీ చేయడం రెండోసారి కావడం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 14% ఓట్లు లభించడం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పోలిస్తే పార్టీకి బలమైన కేడర్ నెట్‌వర్క్ లేకపోవడం.

# హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. నగరంలో ఆదివారం సాయంత్రం బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మియాపూర్, చందానగర్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, సికింద్రాబాద్, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, జవహార్ నగర్ ప్రాంతాల్లో వర్షం ముమ్మరంగా కురవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వర్షం తీవ్రతకు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. పలు రహదారులు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడిన చోట్ల పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి ప్రాంతాల్లో వర్షం కారణంగా వ్యవసాయ రంగానికి నష్టం వాటిల్లింది. చౌటుప్పల్ మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న ధాన్యం తడిసిన ఘటన రైతులను ఆందోళనకు గురిచేసింది. అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని కాపాడే చర్యలు చేపట్టారు. వాతావరణ శాఖ ప్రకారం, ఈ వర్షాలు మరో రెండు రోజులు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మాత్రమే బయటకు రావాలని సూచించారు. అత్యవసర సేవల కోసం నగర పాలక సంస్థ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది.



# నల్లమల పులివి కాదు..
# పోలీసులను అడ్డుపెట్టుకుని తిరుగుతున్న పిల్లివి

హైడ్రా అనేది ప్రభుత్వ ఏజెన్సీ కాదు , కేవలం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ ఏజెన్సీలా పని చేస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక పక్కన మూసీ ఒడ్డున పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ హైడ్రా ఆ పక్కకు చూడట్లేదని తెలిపారు. కేవలం పేదవాళ్ల ఇళ్ల మీదనే హైడ్రా ప్రతాపం అంతా చూపిస్తుందని మండిపడ్డారు. హైదరాబాద్ గాజులరామారంలో హైడ్రా కూలగొట్టిన పేదల ఇండ్ల స్థలాన్ని, పార్టీ మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కబ్జా చేసిన 11 ఎకరాల స్థలాన్ని జగదీశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇళ్లు కనిపించేవని అన్నారు. ఇప్పుడు మాత్రం రేవంత్ రెడ్డి హైడ్రాతో కూలగొట్టిన పేదల ఇండ్ల శిథిలాలు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే అరికపూడి గాంధీ గాజులరామారంలో 11 ఎకరాలు కబ్జా



చేస్తే.. అతని మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. చర్యలు తీసుకోకపోగా.. పోలీసులతో ఆ ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి భద్రత కల్పిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నిన్న జూబ్లీహిల్స్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే పెన్షన్లు, ఫ్రీ బస్సు, రేషన్ ఉండదని పేదవాళ్లను భయపెడుతున్నాడని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అవన్నీ ప్రభుత్వ పథకాలు అని.. వాటిని ఆపడానికి.. అవేమీ నీ అబ్బ సొత్తు కాదని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు మొదలైందని అన్నారు. నిన్ను తరిమికొట్టే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నువ్వు నల్లమల పులివి కాదు.. పోలీసులను అడ్డుపెట్టుకుని తిరుగుతున్న పిల్లివి అని ఎద్దేవా చేశారు.

## బయోటెక్నాలజీ విద్యార్థులకు శుభవార్త




**నిజామాబాద్:** తెలంగాణ యూనివర్సిటీ (నిజామాబాద్) ఎం.ఎస్సీ బయోటెక్నాలజీ విద్యార్థులకు శుభవార్త. ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ (ఫాబా)ఆధ్వర్యంలో నిర్వహించిన 10 రోజుల ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమానికి ఎస్వీఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ప్రయోగాలను వారి చేతులతో స్వయంగా చేసే అవకాశం లభించింది. పరిశ్రమ స్థాయి నైపుణ్యాలను పెంచే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి, ఫాబా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ పల్లా రెడ్డన్న, వారి బృందం చేసిన కృషి ప్రశంసనీయంగా నిలిచింది. విద్యార్థులు తమ అకడమిక్ పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టడానికి, భవిష్యత్తులో పరిశ్రమలకు సిద్ధం కావడానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడింది. ఇలాంటి విలువైన కార్యక్రమానికి తోడ్పాటు అందించిన ఎస్వీఎస్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను, ఫాబా బృందాన్ని, విద్యార్థులను ప్రోత్సహించిన ప్రొఫెసర్ ప్రవీణ్‌ను యూనివర్సిటీ వర్గాలు అభినందించాయి.

## అసలేం జరుగుతున్నది తెలంగాణలో..?
## సీఎం రేవంత్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటి ప్రశ్న

**హైదరాబాద్ :** షాద్‌నగర్ బైపాస్ రోడ్డుపై సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీ విద్యార్థినులు చేపట్టిన ఆందోళనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. అసలేం జరుగుతున్నది తెలంగాణలో అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు.



ప్రిన్సిపల్ శైలజ వేధింపులు తట్టుకోలేక ఎన్‌హెచ్ 44పై గురుకుల విద్యార్థినులు ఆందోళన చేశారు. మఫ్టీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ విద్యార్థినులపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థినులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వాహనాల్లో ఎక్కించడం దారుణమన్నారు. అసలేం జరుగుతున్నది తెలంగాణలో రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఇదేనా ఇందిరమ్మ పాలనలో అమ్మాయిలకు అందుతున్న న్యాయం. విద్యా శాఖ మంత్రిగా వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఇలా అరెస్ట్ చేస్తారా? మహిళల గురించి కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి.. చేసేదొకటి.. జూబ్లిహిల్స్‌లో మహిళలే మిమ్మల్ని ఓడించి, మీకు బుద్ది చెప్తారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## షాద్‌నగర్‌లో తీవ్ర ఉద్రిక్తత

-మొదటిపేజీ తరువాయి

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింపజేసేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో ఓ మహిళా కానిస్టేబుల్‌కు, విద్యార్థినులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ఆమె ఓ విద్యార్థినిపై చేయి చేసుకోవడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహానికి గురైన తోటి విద్యార్థినులు ఏకమై మహిళా కానిస్టేబుల్‌పై తిరగబడ్డారు. "న్యాయం చేయమని అడిగితే మమ్మల్నే కొడతారా?" అంటూ పోలీసులను నిలదీశారు. ఈ అనూహ్య పరిణామంతో పోలీసులు, స్థానికులు నిశ్చేష్టులయ్యారు. జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి తమ సమస్యలు విని, పరిష్కారం చూపే వరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థినులు తేల్చిచెప్పారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు కొందరు విద్యార్థినులను బలవంతంగా వాహనంలోకి ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో షాద్‌నగర్ పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విద్యార్థినుల ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఆందోళన కారణంగా జాతీయ రహదారిపై కూడా కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## దమ్ముంటే ఆ పథకం ఆపండి

-మొదటిపేజీ తరువాయి

భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

## పాఠశాలల్లో ఏఐపై తరగతులు

-మొదటిపేజీ తరువాయి

(ఎక్స్ట్రా లెర్నింగ్ ప్రోగ్రాం) విధానంతో పాటు జీ కాంప్రెస్ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పిల్లలే దశలవారీగా సొంతంగా నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. గణితంలో అవరోహణ, ఆరోహణ క్రమాలు, రంగులు వేయటం, పజిల్స్, డిజైన్లు రూపొందించటం లాంటివి ఉన్నాయి. ఇంగ్లీష్?లో లెటర్స్ మిస్సింగ్, తెలుగులో పదాలు పలకటం, తిరిగి చెప్పటం, గుర్తించటం, చిత్రాల ద్వారా తప్పుఒప్పులులాంటి విషయాలను పిల్లలు నేర్చుకుంటున్నారు. హెడ్‌ఫోన్స్ పెట్టుకొని పదాలను ఉచ్చరించటం, తప్పుఒప్పులను గుర్తించటం వంటివి చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాఠ్యాంశాలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర డిజిటల్ విధానాల్లో బోధన కొనసాగిస్తున్నప్పటికీ చాలా వరకు ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్లు, ఇతర వసతులు లేవు. సమీపంలోని ఉన్నత పాఠశాలల సామగ్రిని ఉపయోగిస్తున్నారు. ఇప్పటికే పలు బడుల్లో హెడ్‌ఫోన్స్ కొనుగోలు చేశాయి. కంప్యూటర్లు అందించేందుకు విద్యాశాఖ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కంప్యూటర్ల అవసరంపై ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. వచ్చే విద్యా సంవత్సరం సిలబస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాఠ్యాంశాలు చేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఎస్ఈఆర్టీలో శిక్షణనిచ్చారు : ఎక్స్ట్రా లెర్నింగ్ ప్రోగ్రాం ద్వారా వెనుకబడిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగవుతున్నాయని దోనూరు ప్రధానోపాధ్యాయురాలు స్వప్నప్రియ తెలిపారు. పిల్లలు చాలా సులువుగా పాఠాలను నేర్చుకోగలుగుతున్నారని చెప్పారు. మెలకువలతో పాటు ఇతర అంశాలను విద్యార్థులకు బోధించేందుకు పలువురు ఉపాధ్యాయులకు ఇటీవల ఎస్ఈఆర్టీలో శిక్షణనిచ్చారని వివరించారు.


## కోకాపేటలో మున్నూరుకాపు
## భవననిర్మాణం పూర్తి చేస్తాం: మంత్రి పొన్నం



**హైదరాబాద్:** కుల గణన నిర్వహించి దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్తున్నామన్నారు. బలహీనవర్గాలన్నీ ఐక్యంగా పోరాడి దీనిని సాధించుకోవాలన్నారు. మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారంతా ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలో మున్నూరు కాపు భవననిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పొన్నం హామీ ఇచ్చారు. మరోవైపు యూసుఫ్‌గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌ఛార్జి, ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికీ ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేసి..వాళ్లంతా ఓటు వేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

## బీబీనగర్‌లో కారు బీభత్సం..
## చెరువులోకి ఎగిరిపడిన యువతి

**యాదాద్రి భువనగిరి:** బీబీనగర్‌లో కారు బీభత్సం సృష్టించింది. యువతి, యువకులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. కారు ఢీకొట్టడంతో యువతి చెరువులోకి ఎగిరిపడింది. అతి వేగంగా వచ్చి చెరువు కట్ట మూల మలుపు వద్ద డివైడర్‌ను ఢీ కొట్టిన థార్ వాహనం.. అదే సమయంలో



అక్కడే నిలిచి ఉన్న యువతి, యువకుడిని ఢీ కొట్టింది. అక్కడికక్కడే యువకుడు మృతి చెందగా.. యువతి చెరువులో పడిపోయి మృతి చెందింది. థార్ వాహనంలో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సంపాదకీయం

# ఆపత్కాలంలో ఆసరా ఏది?

తెలుగు రాష్ట్రాలను కంటి మీద కునుకు లేకుండా చేసిన మొంథా తుపాను చివరకు ప్రశాంతంగా ముగిసినా ఎడతెరిపి లేని వర్షాలతో లక్షలాది ఎకరాల పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. రెండు చోట్లా నదులూ, వాగులూ, వంకలూ, గెడ్డలూ ఉద్ధృతంగా ప్రవహించి కట్టలు తెంచుకుని జనావాసాలను ముంచెత్తాయి. సముద్రంలో పెను తుపానుగా బలపడి ప్రళయ భీకర రూపంతో భయపెడుతూ వచ్చిన తుపాను, తీరానికి దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉండగా ఏర్పడిన 'విండ్ షీర్'(గాలికోత) ధాటికి విచ్ఛిన్నమై శాంతించిందని వాతావరణ నిపుణులంటున్న మాట. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంతాల్లో 15 లక్షల ఎకరాల్లోని వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో వరి విస్తీర్ణమే 11 లక్షలంటున్నారు. తెలంగాణలో దాదాపు 14 జిల్లాలు మొంథా ప్రభావంతో కుండపోత వర్షాలతో ఇక్కట్లపాలయ్యాయి. పలు జిల్లాల్లో పంటలు దెబ్బతినటంతో పాటు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం సైతం నీట మునిగింది. ప్రకృతి వైపరీత్యాల ఆనవాళ్లను ముందుగా గుర్తించే సాంకేతికత అందుబాటులో కొచ్చి తుపాను తాకిడి ప్రాంతాల్లోని ప్రజలను సహాయ శిబిరాలకు తరలించటం సులభ మవుతోంది. కానీ అది మాత్రమే సరిపోదు. విపత్తులొస్తే... పంట నష్టం ఏర్పడితే జరగ గల నష్టాన్ని అంచనా వేసుకుని పంటల బీమా పథకాలను అమలు చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీలివ్వాలి. రైతులకు ఆసరాగా నిలిచే 'రైతు భరోసా' వంటి పథకాలుండాలి. ఆర్బీకేలు అన్ని విధాలా సాయపడాలి. పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలుండాలి. ఎన్నో తుపాన్లు చూశానని ఏపీ ముఖ్యమంత్రి స్వోత్కర్షకు పోతున్నారు. నిజమే... ఆయన వచ్చినప్పుడల్లా అయితే తుపాన్లు లేదా కరువు కాటకాలు రివాజైన సంగతి తెలుసు. మరి ఎన్నో తుపాన్లు చూసిన నేతకు ఆపత్కాలంలో అక్కరకొచ్చే ముందస్తు చర్యలు తీసు కోవాలన్న స్పృహ ఎందుకు అడుగంటింది? అంతకుముందు జగన్ ప్రభుత్వ హయాంలో 85 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఉచిత పంటల బీమా పథకం అమలు చేశారు. అందువల్ల విపత్తుల బారిన పడిన 54.5 లక్షలమంది రైతులకు రూ. 7,802 కోట్లు బీమా పరిహారం లభించింది. కానీ తన ఏలుబడి మొదల య్యాక బాబు వీటన్నిటినీ ఎలా విస్మరించగలిగారు? ఆర్బీకేలను భ్రష్టుపట్టించారు. ఇన్‌పుట్ సబ్సిడీలు అటకెక్కాయి. నిరుడూ, ఈ ఏడాదీ ఈ సబ్సిడీల రూపేణా ఒక్క రూపాయి అందించింది లేదు. బాబు సర్కారు నిర్వాకం వల్ల ఇప్పుడు పంట రుణాలు తీసుకున్న 19 లక్షల మంది రైతులకు మాత్రమే బ్యాంకులు కల్పించిన బీమా సదుపాయం ఉంది. మొంథా వల్ల తీవ్రంగా నష్టపోయిన మిగతా 66 లక్షల మంది రైతులు ఏం కావాలి? 'రైతు భరోసా' పేరు మార్చి 'అన్నదాత సుఖీభవ' అన్నారు. పేరేదైతేనేం... ఈ రెండేళ్లలో ప్రతి రైతుకూ ఇంతవరకూ రూ. 40,000 చొప్పున నగదు అందాలి. కానీ ఇచ్చిందెంత? కేవలం రూ.5,000! అనుభవశాలి చేయాల్సిన పనేనా ఇది?! ప్రభుత్వం నుంచి ఏదో రూపేణా సాయం అందుతుంటే, పంటలకు బీమా సదు పాయం ఉంటే, దిగుబడులకు గిట్టుబాటు ధరలు అందజేస్తే ఇలాంటి కష్టకాలంలో నిండా మునిగిపోయామన్న దిగులు రైతులను ఆవరించేది కాదు. అవన్నీ ఎగ్గొట్టినందుకు దోషిగా నిలబడాల్సింది పోయి రైతులతో ఆయన పరిహాసమాడుతున్నారు. ప్రచార యావ శ్రుతి మించి ఆర్టీజీఎస్ కేంద్రంలో కూర్చుని తుపాను నిలువరించినట్టు తెగ ప్రచారం చేసుకుంటున్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలు తిండి, నీళ్లు లేక అలమటిస్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలు అసలు చూస్తున్నారా? అక్కడక్కడ తూ తూ మంత్రంగా సాయం చేసి చాటుకోవటం తప్ప బాధితులందరికీ అందజేయాలన్న సంకల్పం ఏదీ? కొన్నిచోట్ల వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పక్షాలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనటం కొంత ఊరట. ఎన్టీఆర్ జిల్లాలో ఒక పునరావాస కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ అందించిన ఆహారం తీసుకున్నారన్న కక్షతో అక్కడివారిని టీడీపీ పెత్తందార్లు వెళ్లగొట్టిన వైనం తెలుసా? ఇప్పటికైనా మించిపోయింది లేదు. డబుల్ ఇంజన్ సర్కారని చెప్పుకుంటున్నారు గనుక బాధిత రైతులందరికీ తక్షణ సాయం అందించాలి. నష్టం అంచనాలు పక్కాగా ఉండాలి. నష్టపోయినవారికి సాధ్యమైనంత త్వరగా పూర్తి పరిహారం అందేలా చూడాలి.

# కానరాని మీడియా స్వేచ్ఛ...

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలం దాపురించింది. మీడియా కు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండ మావులే అవుతు న్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచం లోని పలు దేశాలలో దాదాపు వెయ్యి మంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మన దేశం లోనూ హత్యలకు, చిత్ర హింసలకు, దాడులకు గుర వుతున్న సంఘటనలు లేక పోలేదు. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 2న "జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. జర్నలిస్టులకు రక్షణ చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి ' (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్స్ఛేంజ్ – ఐఎఫ్ఇఎక్స్) అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి ఏడాది నవంబరు 2న 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్ప యిన్స్ లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితో పాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకు పడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చి చంపింది. ఈ దారుణ కాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే వున్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకొనే పౌరసమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఏటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకో వాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే గాకుండా ప్రతి సంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారి భజనచేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు,చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు




సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేత ల్లోకి తీసుకొనేందుకు ప్ర యత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాద కులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించ కుండా ఒక మూలన పడ వేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకో లేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తి పోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటంలో ప్రెస్ కౌన్సిల్ చేష్టలు ఉడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపటం, సిఫార్సులు చేయటం, సుభాషితాలు చెప్పటం తప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్ కౌన్సిల్ నేడు ఏమీ చేయలేని స్థితిలో ఉంది. అటు తప్పు చేసిన యాజ మాన్యాలను, ఇటు మీడియా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలను నిలదీయలేని సంకట స్థితిలో వుంది. ప్రెస్ కౌన్సిల్‌కు, ప్రజాస్వామ్య పద్దతుల్లో ప్రతినిధుల ఎంపిక జరగాలని, తగిన అధికారాలు ఇవ్వాలన్న న్యాయమైన డిమాండ్లను ఎవరూ పట్టించు కోవటం లేదు.

# శాశ్వత ప్రణాళికతోనే.. తుపానుకు అడ్డుకట్ట!

తాజా తుపానుకు థాయ్‌లాండ్ దేశం 'మొంథా' అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. అయితే పరిమళాలు వెదజల్లాల్సిన సుమం కుసుమమై జల ప్రళయాన్ని సృష్టించింది.మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలా కుతలం చేసింది. మరోసారి ప్రకృతి తన ఉన్మాదాన్ని ప్రదర్శించింది. బుధవారం తెల్లవారుజామున తీరాన్ని దాటిన ఈ తుపాను పెను విధ్వంసం సృష్టించింది. గంటకు 100 కిలో మీటర్ల వేగంతో వీచిన గాలులు, కుండపోత వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. తీరప్రాంత ప్రజలు అల్లాడిపోయారు. రోడ్లు, చెరువులు, పంట పొలాలు.. అన్నీ నీటమునిగి పోయాయి. కేవలం కోస్తా జిల్లాల్లోనే భారీ నష్టం సంభవించింది. ఈ తుపాను వల్ల రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి తీవ్ర దెబ్బ తగిలింది. విస్తారమైన వ్యవసాయ భూములపై పడి ఉన్న పంటలను నాశనం చేసింది. వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికల ప్రకారం, 15 జిల్లాల్లో 1,12,914 హెక్టార్లలో విస్తరించి ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. ఈ తుపాను ధాటికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అత్యంత ప్రభావితమైంది, భారీ వర్షాలు, గాలుల కారణంగా 24,782 హెక్టార్ల పంటలు మునిగిపోయాయి. పంట నష్టాన్ని అంచనా వేయడానికి వ్యవసాయ పొలాల్లో నిలిచిన నీటిని తొలగించే చర్యలను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. బాధిత రైతుల ధృవీకరణ పూర్తయిన తర్వాత రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి కింద పరిహార చర్యలను ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ తుపాను వల్ల మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పంట ఉత్పత్తి తగ్గిపోవడంతో మార్కెట్లలో సరఫరా అంతరాయం తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'మొంథా ప్రభావం కనీసం రెండు నెలలు కొనసాగుతుందని, ఖచ్చితమైన నష్టం ఇంకా అంచనా



వేయనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ అధికారులు 43,000 హెక్టార్లకు పైగా నష్టం వాటిల్లిందని, దాదాపు 83,000 మంది రైతులు ప్రభావితమయ్యారని అంచనా వేశారు మొంథా తుపాను కారణంగా విద్యుత్తు శాఖకు ప్రాథమిక అంచనా మేరకు రూ.18 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రోడ్లు దెబ్బతినడం వల్ల రోడ్డు రవాణా కూడా దెబ్బతింది. తుపాను ధాటికి దాదాపు 1,632 కి.మీ. రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు త్వరిత గతిన చేపట్టాలి. సబ్సిడీపై విత్తనాలు రసాయన క్రిమిసంహారక మందులు రైతులకు ఆందించాలి. పంటపొలాల్లో ధ్వంసమైన పంటలను సామూహికంగా యంత్రాలతో తొలగించాలి. శాశ్వత ప్రాతి పదికపై తుపాన్ పునరావాస కేంద్రాలు ఏర్పాటు, అలాగే కాల్వల్లో పూడిక కాల్వ చెరువు గట్టుల పటిష్టత కొరకు గ్రామ రైతు సంఘాల సాయంతో చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చెరువుల ఆక్రమణ ఆరికట్టాలి. కాజ్‌వేలు వంతెనలు పటిష్ట పరచాలి. అవసరమైన చోట కొత్తవాటిని నిర్మించాలి. వ్యవసాయ మార్కెట్ యార్డులలో శాశ్వత భవనాలు షెడ్ నిర్మాణాలు చేపట్టాలి. త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టి కేంద్రం నుంచి నిధులు రాబట్టి ఆన్నదాతకు సహాయం చేయాలి. రాజకీయ లబ్ధికి, ప్రచారానికి తావు ఇవ్వకుండా ప్రభుత్వం వ్యవహరించాలి. తాత్కాలిక ఉప శమనం కంటే శాశ్వత విధివిధానాలవల్ల ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలనూ, ప్రజలను కాపాడిన నాడే సార్దకత.

# మురుగు శుద్ధి ప్లాంట్ ను వేరే ప్రాంతానికి మార్చాలి







**ఉప్పల్ శివారు కాలనీవాసుల ఆందోళన..**

**మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,నవంబర్02(సూర్యరేఖ)**ఉప్పల్ శివారు కాలనీలలో కొన్నిరోజులుగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఉప్పల్ హిల్స్,కురుమనగర్, లక్ష్మీనర్సింహ్మాకాలనీల సమీపంలో నిర్మిస్తున్న మురుగు శుద్ధి ప్లాంట్(ఎస్టీపీ)నిర్మాణమే దీనికి ప్రధాన కారణం. స్థానికులు ఎస్టీపీని తమ కాలనీల సమీపంలో నిర్మించవద్దని ఆదివారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మద్దతు ప్రకటించి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఇప్పటికే రకరకాల కాలుష్యాలతో ఇబ్బందిపడుతున్నామని కాలనీలవాసులు ఆందోళనలో నిరసన గలమెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలనీలవాసులు ప్రజాప్రతినిధులుగా మేం ఎవరం అభివృద్ధిని,ఎస్టీపీ నిర్మాణాన్ని వ్యతిరేకించడం లేదని కాలనీలవాసుల ప్రయోజనం దృష్ట్యా మూసీ సమీపంలో నిర్మించాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. రకరకాల కాలుష్యంతో ఇప్పటికే కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు దీనిని గుర్తించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి నాగరాజు,ఆకుల మహేందర్, నిరంజనాచారి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



**ఉప్పల్,నవంబర్02(సూర్యరేఖ)**ఇటీవల జరిగిన హైదరాబాద్(సోమాజిగూడ)ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో రెండవసారి అధ్యక్షునిగా ఎన్నికైన గిరి విజయ్ కుమార్ రెడ్డిని ఆదివారం రాష్ట్ర యువ కాపునాడు ఉపాధ్యక్షుడు గడ్డం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న విజయకుమార్ రెడ్డిని జర్నలిస్టులు రెండోసారి ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటున్న విజయ్ కుమార్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## మల్లాపూర్ డివిజన్ నందీశ్వరాలయ దేవస్థాన నూతన కమిటి ఏర్పాటు

**నెమలి అనిల్ కుమార్**



**ఉప్పల్,నవంబర్02(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లోని నందీశ్వరాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో దేవస్థాన నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా పీజీ.సుదర్శన్,ప్రధాన కార్యదర్శిగా కోయలకొండ రాజేష్,కోశాధికారిగా పొట్లచెరువు కృష్ణ,ఉపాధ్యక్షులుగా తోట నవీన్ గౌడ్,లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు,గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య సలహాదరులతో కలిసి నూతన కమిటీని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ముఖ్య సలహాదారులు నెమలి రవి కుమార్,భామిని అనంతరామ్,శ్రీహరి గౌడ్, పైళ్ల ప్రవీణ్,కమిటీ సభ్యులు సిహెచ్.మల్లేష్,నెమలి శ్రవణ్,తండా వాసుగౌడ్,గణేష్,తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,ప్రధాన అర్చకులు మనోజ్,లు పాల్గొన్నారు.

## హరే రామ హరే కృష్ణ మహా మంత్రం ఉత్సవాలలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,నవంబర్ 02(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ ఎస్ వైసి మున్సిపల్ గ్రౌండ్ లో శ్రీ జగన్నాథ్ మహాప్రభూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న హరే రామ హరే కృష్ణ మహా మంత్ర ఉత్సవాలకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ పూజలు..

**పాల్గొన్న జట్టగొల్ల పిరప్ప**



**అందోల్,నవంబర్ 02 (సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని జటగొల్లపిరప్ప అన్నారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగికే గ్రామంలో లక్ష్మిపూజ నిర్వహించారు. వ్యక్తి ప్రజలకు ప్రతి ఒక్కరితో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఆపదలో అండగా వుండే వ్యక్తి జటగొల్లపిరప్ప లక్ష్మిపూజ అంగరంగ వైభవం గా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్నేహితులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం పిరప్ప నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# లంకల దీపక్ గెలుపు కోసం బెల్లంపల్లి బిజెపి నాయకుల ప్రచారం





**బెల్లంపల్లి,నవంబర్02(సూర్యరేఖ)**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ విజయం కోసం మంచిర్యాల జిల్లావాసులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో బెల్లంపల్లి వాసులు,బీజేపీ నాయకురాలు నల్లుల సంగీత న్యాయవాది ప్రచార బృందంలో పాల్గొని ఓటర్లను ఆకర్షించారు. స్థానిక ప్రాంతాల్లో ప్రజలతో భేటీ అయిన ఆమె,జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సమర్థ నాయకుడైన లంకల దీపక్‌కు ఓటు వేయండి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీతల్ మహేందర్ సాగర్ తదితరులు కూడా పాల్గొని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ పరిధిలో మంచిర్యాలవాసుల చురుకైన పాల్గొనడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల్లో బీజేపీ అభ్యర్థి పట్ల ఉత్సాహం గమనార్హంగా ఉందని,పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎంపీ ఈటెల రాజేందర్,పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రఘునందన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మైనంపల్లి హనుమంతరావు,పరమేశ్వర్ రెడ్డి





**జూబ్లీహిల్స్,నవంబర్02(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనంపల్లి హనుమంత్ రావు,జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్,తో కలిసి ఆదివారం రహమత్ నగర్ డివిజన్ పరిధిలో పలు బస్తీలు, కాలనీలలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించగా,ప్రతి బస్తీలోనూ, ప్రతి ఇంట్లోనూ విశేష స్పందన లభించింది. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న తీరు చూసిన తర్వాత,ఈ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని స్పష్టమవుతోందని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ఓటమి ఖాయం..భయంతో డివిజన్ కు ఇద్దరు మంత్రులు



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్02(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా షేక్పేట డివిజన్ లో భారతీయ జనతా పార్టీ అనుబంధ బీజెవైయం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ జీ,గోల్కొండ జిల్లా బీజెవైయం కార్యదర్శి జొన్నకుంటి మధుసూధన్, కార్వాన్ నియోజకవర్గ ఐటీ సెల్ కన్వీనర్ మనీష్ థోరత్ బృందం నాయకులు,కార్యకర్తలతో ఇంఇంటింటి పాదయాత్ర నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...లక్ష కోట్లు అప్పు తెచ్చి ఏం చేస్తున్నారని సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే విమర్శలు గుప్పిస్తున్నారని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైనదని,ఓటమి భయంతోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కౌరవ సేనలా ప్రతి డివిజన్ లో ఇద్దరు చొప్పున మంత్రులను దింపిదన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.

# సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వృత్తి విద్య ఉద్యోగ మేళా

**ఉప్పల్,నవంబర్ 02(సూర్యరేఖ)** సమగ్ర శిక్షా,వృత్తి విద్య విభాగం ఆధ్వర్యంలో ఎస్పి డి.నవీన్ నికొలస్ మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ యుఎఫ్ వృత్తి విద్యపూర్వ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ మేళా నిర్వహించారు. 2015-16విద్యా సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రంలోని 409 ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఈ ఉద్యోగ మేళాలో 1,200కి పైగా విద్యార్థులు పాల్గొనగా,35 ప్రముఖ సంస్థలు ఉద్యోగావకాశాలు కల్పించాయి. వీరిలో 250 మందికి పైగా విద్యార్థులు ఎంపిక కాగా,120 మంది విద్యార్థులకు రూ.15వేల నుండి రూ.27వేల వరకు వేతన ప్యాకేజీలతో ఉద్యోగ ఆఫర్ లెటర్లు అందించారు. అతిథులుగా ఏఎస్పి డి.రాధారెడ్డి, జెడి వెంకటనర్సమ్మ ,వృత్తి రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేశ్వరరావు,లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# తెలంగాణ ఉద్యమకారుల సమన్వయకమిటీ చైర్మన్ గా ప్రొఫెసర్ కోదండరాం ఎన్నిక




**హైదరాబాద్,నవంబర్02(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ గా తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్,ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ సంఘాలు, తెలంగాణ టీజేఏసీ సంఘాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఉద్యమకారులందరూ తమ ఆకాంక్షల సాధన కోసం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం కోదండరాం సార్ నేతృత్వంలో పనిచేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం తక్షణమే గుర్తింపునిస్తూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ నెలలో ఉమ్మడి పది జిల్లాలలో ఉద్యమకారుల సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించి జిల్లా స్థాయిలలో సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.డిసెంబర్ 3న శ్రీకాంతాచారి వర్ధంతి సభను ఎల్బీనగర్ లో ఉద్యమకారుల సమక్షంలో నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.డిసెంబర్ నెలలో హైదరాబాదులో రాష్ట్రస్థాయి ఉద్యమకారుల సదస్సు ఏర్పాటు చేయాలని ఈ సదస్సు తీర్మానించినట్లు కోదండరాం ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి తెలంగాణ ఉద్యమకారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆసమావేశానికి ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించి మాట్లాడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు హెల్త్ కార్డులు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ అమరవీరుల కుటుంబాలకు అండగా తదితర సమస్యలను ఈ కమిటీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఆయన వెల్లడించారు.ఈ సమన్వయ కమిటీ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుడు జర్నలిస్టు ఎం.నరసయ్య అధ్యక్షత వహించగా వివిధ తెలంగాణ ఉద్యమ సంఘాల నాయకులు టిజేఏసీ ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు కాచం సత్యనారాయణ,సుల్తాన్ యాదగిరి రామగిరి ప్రకాష్,పూస శ్రీనివాస్, తెలంగాణ వెంకన్న,తుల్జారెడ్డి,బండి రమేష్, కుమారస్వామి లక్ష్మారెడ్డి,నిజ్జన రమేష్,అశోక్ రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్,తెలంగాణ కొమరయ్య అంజిరెడ్డి, రూబీ పాండు శ్రీనివాస్ యాదగిరి మల్లేష్, తోటనరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంద్రానగర్ కాలనీవాసులు**

**ఉప్పల్,నవంబర్02(సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రామంతపూర్ ఇంద్రానగర్ మెట్లగల్లికి ఎన్నో ఏళ్ల నుంచి రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున సమస్య గురించి పరమేశ్వర్ రెడ్డికి ఇంద్రనగర్ కాలనీవాసులు తెలియజేశారు.వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి రూ.30లక్షల సిసి రోడ్డు మంజూరు చేయించినందుకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఇంద్రనగర్ కాలనీవాసులు,కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫిక్,రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్,రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆదినారాయణ గౌడ్ వెంకటేష్ సత్యనారాయణ, రాపోలు రాములు,గొంగిడి శ్రీకాంత్,పూస బాలరాజ్, పూస మల్లికార్జున్,షరీఫ్ బాయ్ గాయత్రిగౌడ్, అంబికా,శోభ,మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ రాజిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త భాస్కర్, గరిక సుధాకర్ అశోక్ సూర్య,ఐకాన్ స్వామి,సాయి, బాలు ముత్యాల బాబు,శగా శ్రీధర్,విజయ్,అరుణ్ సాయి విశాల్ స్టార్ అశోక్,మైనార్టీ స్టేట్ నాయకులు మహమ్మద్ నయీమ్,అబ్దుల్ మతిన్ తోట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి

**లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త**

**తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరంప్రారంభం..**

**కొల్చారం,నవంబర్02(సూర్యరేఖ)**తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ఆదివారం ఉదయం లాంఛనంగా ప్రారంభమైంది.లయన్స్ క్లబ్ అధ్యక్షులు,నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ”మధుమేహం మన ఆరోగ్యానికి సైలెంట్ కిల్లర్ లాంటిదే..దానిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం,నియంత్రణలో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత”అన్నారు.సుష్మా హాస్పిటల్ ఆవరణలో ప్రతి రోజు సాధారణ షుగర్ స్క్రీనింగ్ క్యాంప్ కొనసాగుతుండగా,ప్రతి ఆదివారం ప్రత్యేక “మేఘా క్యాంప్” నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ...“మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా ఉండే వ్యాధి.ఇది శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా దానిని సరిగా వినియోగించకపోవడం వల్ల ఏర్పడుతుంది”అని వివరించారు.డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ.. “అధిక దాహం,తరచుగా మూత్రవిసర్జన, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు మధుమేహ సూచనలు కావచ్చు.. గ్లూకోజ్ మన కండరాలకు ప్రధాన ఇంధనం”అని అన్నారు.లయన్ లేడీ డాక్టర్ సుష్మాదేవి మాట్లాడుతూ...“ఇన్సులిన్ హార్మోన్ మనం తీసుకునే ఆహారంలోని గ్లూకోజ్‌ను కణాలలోకి చేర్చడానికి సహాయపడుతుంది. అందువల్ల దాని సక్రమ ఉత్పత్తి అత్యంత కీలకం”అన్నారు.లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ మాట్లాడుతూ.. “మధుమేహం కనిపించని వ్యాధి అయినా దాని ప్రభావం విస్తారమైనది. మానసిక ప్రశాంతత, వ్యాయామం,సమయపాలన ద్వారా దీనిని నియంత్రించవచ్చు..ఉచిత షుగర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి”అని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్ మహమ్మద్ హమ్మద్,లయన్ డాక్టర్ అప్సర్ భాయ్ లయన్ తాడూరు కృష్ణారెడ్డి,లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి,డాక్టర్ సింధు,కొక్కొండ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,నవంబర్02(సూర్యరేఖ)**మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,కార్తిక్ రెడ్డి,లు పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి



**ఉప్పల్,నవంబర్02(సూర్యరేఖ)**మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని రాష్ట్ర యువజన విభాగంనాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి,కొప్పుల కుమార్,గిల్బర్ట్,సురేష్ నాయక్,ప్రవీణ్,లు పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని సత్యనారాయణ ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ఏపీకి చేరిన అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్ర..



**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)** అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రను ప్రశాంతకర వాతావరణంలో నిర్వహించాలని,ఈ మేరకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఉప్పర్ పల్లి హరిహరపుత్ర అయ్యప్ప సేవాసమితి కృష్ణగౌడ్ మామ గురుస్వామి,కిట్టు గురుస్వాములు ఆకాంక్షించారు.ఆదివారం ఆయన ఆధ్వర్యంలో ఉప్పరపల్లి నుంచి పాదయాత్రగా ఆంధ్రప్రదేశ్ బార్డర్ కు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.కిట్టు గురుస్వామి మాట్లాడుతూ...శబరిమల యాత్ర విజయవంతంగా జరగాలని,శబరిమల అయ్యప్ప స్వామిని కోరుతున్నామని తెలిపారు. ఈ పాదయాత్రలో కిషన్ గురుస్వామి,శ్రీకాంత్ రెడ్డి,గురుస్వామి స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## చికాగో ఓపెన్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ దక్కించుకున్న గుంటి రాజ్ కుమార్




**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)**ఢిల్లీలోని చికాగో ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో యూఎస్ఏ విశ్వవిద్యాలయం నుంచి గుంటి రాజ్ కుమార్ గౌరవ డాక్టరేట్ (హెచ్‌సీ) అందుకున్నారు.భారతదేశంలో రియల్ ఎస్టేట్ సాధికారత, సామాజిక సేవ,దేశ నిర్మాణం కోసం వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమాలలో తన జీవితకాల కృషికి హానరిస్ కాసా బోధనలో సమ్మిళిత గౌరవ డిగ్రీని అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ గౌరవం తన ఒక్కడికే కాదని,ఇది తన ఎన్జీవోఎస్ నెట్‌వర్క్‌కే చెందుతుందన్నారు.

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన పెండ్యాల సాయిమాలిక్





**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా చొరవ చూపుతానని సామాజిక కార్యకర్త,శ్రీనివాస సేవాసమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ అన్నారు.ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్-60 బుద్వేల్ గ్రామంలో శ్రీశివ సాయికాలనీలో డ్రైనేజీ పొంగిపొర్లుతోందని స్థానికులు పెండ్యాల సాయిమాలిక్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి సమస్యకు పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా పెండ్యాల సాయిమాలిక్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం జరుగుతుందని వెల్లడించారు.ఎక్కడ ఏ సమస్య తలెత్తినా వాటి పరిష్కారానికి చొరవ చూపుతానని వివరించారు.

## రెడ్ రోజ్ మార్ట్ సహకారంతో ఈ నెల4న మేఘ జాబ్ మేళ...




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్02(సూర్యరేఖ)**మెహదీపట్నం గుడిమల్కాపూర్ ప్రాంతంలోని పిల్లర్ నం.67వద్ద గల కింగ్స్ ప్యాలెస్ లో ఈ నెల4వ తేదీ,మంగళవారం ఉదయం7గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు మేఘ జబ మేళ నిర్వహించటం జరుగుతోందని నిర్వాహకులు మన్నన్ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్పాట్ ఆఫర్ లెటర్తో 70 కంటే ఎక్కువ కంపెనీలు పాల్గొంటున్నాయి.ఈ జాబ్ ఫెయిర్10వ తరగతి నుండి ఏదైనా డిగ్రీ పాస్ లేదా ఫెయిల్, ఫ్రెషర్లు,అనుభవం ఉన్నవారు ఎవరైనా పాల్గొన వచ్చున్నారు.ఇందులో ఇంటి నుండి పని చేసే ఉద్యోగాలు,ఐటీ ఉద్యోగాలు ఐటీయేతర ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయన్నారు.సంబంధిత విద్య అర్హత సర్టిఫికెట్లతో హాజరుకాగారని కోరారు.ఇప్పటివరకు మేము భారతదేశం అంతటా 16వేలకు పైగా ఉద్యోగాలను ఎటువంటి రుసుము లేకుండా అందించామని పేర్కొన్నారు.ఫ్రెషర్లు లేదా అనుభవం ఉన్న వారందరికీ మేము స్వాగతం పలుకుతున్నామని,ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 8374315052 సంప్రదించవచ్చని లేదా నేరుగా ఇంటర్వ్యూకి హాజరుకావచ్చు సూచించారు.

# పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం



కంపు కొడుతున్న కోనాపూర్ గ్రామం..



**కొల్చారం,నవంబర్02(సూర్యరేఖ)** పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామం కంపు కొడుతుంది. వివరాల్లోకి వెళితే..ఇదేదో మొక్కలు రవాణా చేసే ట్రాక్టర్ అనుకుంటే పొరపాటే. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో మూడు నెలలుగా చెత్త ట్రాక్టర్ కదలకపోవడంతో చెత్త ట్రాక్టర్ లోనే మొలకలు వచ్చాయి.మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరుకు నిదర్శనం..అతడు డ్యూటీకి రాకున్నా, విధులు విస్మరించినా మండల స్థాయి అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఆయనను ఏం చేయరని ధీమా..ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తూ పట్టించుకోకపోవడంతో పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది.సర్పంచులు లేకపోవటంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామాల్లో సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు.గ్రామాల్లో ఎక్కడ చూసిన



చెత్తాచెదారం పేరుకుపోయింది.ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి గడ్డి ఏపుగా పెరిగి దోమల ఉధృతి చెంది గ్రామీణ



ప్రాంత ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు.కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇలాంటి తండ్రి ఉంటే ప్రతీ కొడుకు కల నెరవేడుతుంది..వైరల్ అవుతోన్న క్యూఆర్ కోడ్






**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)**సాధారణంగా ఏ తండ్రి అయినా తన కొడుకు ఏ ఇంజనీర్ లేదా డాక్టర్ కావాలని కోరుకుంటారు.మరీ ముఖ్యంగా భారత్‌లో తల్లిదండ్రుల ఆలోచన ఇలాగే ఉంటుంది.అయితే ముంబయికి చెందిన ఓ తండ్రి చేసిన పని ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇప్పుడంతా డిజిటల్ పేమెంట్ల యుగం టాక్సీల్లో,ఆటోల్లో, దుకాణాల్లో ఎక్కడ చూసినా క్యూఆర్ కోడ్లు కనిపిస్తాయి.ప్రయాణం పూర్తయ్యాక స్కాన్ చేసి డబ్బులు చెల్లించడం ఇప్పుడు సాధారణం.కానీ ముంబయిలో ఓ యువతికి ఓ టాక్సీలో కనిపించిన క్యూఆర్ కోడ్ మాత్రం వేరే కథ చెప్పింది..దివ్యషి సిన్హా అనే యువతి ఒక లోకల్ బ్లాక్ అండ్ యెల్లో టాక్సీలో ప్రయాణం చేస్తుండగా ముందు సీటుపై ఒక క్యూఆర్ కోడ్ కనిపించింది.దాన్ని చూసి పేమెంట్ కోడ్ అనుకుని డ్రైవర్‌ను అడిగింది.కానీ డ్రైవర్ ఇచ్చిన సమాధానం ఆమెను ఆశ్చర్యపరిచింది.

**డ్రైవర్ చెప్పిన కథ..**

“అది పేమెంట్ కోసం కాదు మేడం,నా కొడుకు యూట్యూబ్ చానల్‌కి సంబంధించిన క్యూఆర్ కోడ్.!” అని డ్రైవర్ చెప్పాడు.అతని కొడుకు రాప్ మ్యూజిక్ చేసే యూట్యూబర్ అని వివరించాడు.ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే నేరుగా అతని యూట్యూబ్ పేజీకి వెళ్తుందట.

**చానల్ వెనుక ఉన్న క్రియేటివిటీ..**

క్యూఆర్ కోడ్ పక్కన ఒక చిన్న మెసేజ్ కూడా ఉంది.. “హలో,నేను రాజ్..ఈ టాక్సీ డ్రైవర్ నా నాన్న..నేను ర్యాప్ మ్యూజిక్ చేస్తాను.ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నా యూట్యూబ్ చానల్‌కి వెళ్లండి.లైక్ చేయండి, షేర్ చేయండి,సబ్స్క్రైబ్ చేయండి.మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాను. ధన్యవాదాలు!” అంటూ రాసి ఉంది..

**సోషల్ మీడియాలో వైరల్..**

దివ్యషి ఈ అనుభవాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసింది.ఆమె ఈ ఆలోచన అద్భుతమని, స్ఫూర్తిదాయకమని చెప్పింది.పోస్టులో ఆమె టాక్సీలో ఉన్న క్యూఆర్ కోడ్ ఫోటోను కూడా పెట్టింది.దీంతో ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది.“ఇది నిజంగా క్రియేటివ్ ఐడియా”,“తండ్రి, కొడుకుల బంధానికి మంచి ఉదాహరణ”అంటూ నెటిజన్లు ప్రశంసించారు.నిజంగా ఇలాంటి తండ్రి ఉంటే ప్రతీ కొడుకు ఒక ర్యాప్ సింగర్ అవుతారు అంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు.

# ఉప్పల్ భగాయత్ లో అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైన లక్ష దీపోత్సవం





**ఉప్పల్,నవంబర్ 02(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం రాత్రి దీపారాధనతో ప్రారంభమై శ్రీదేవి భూదేవి సహిత శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. అనంతరం భస్మ లింగార్చన అదేవిధంగా మహా మంగళ హారతులు ఇవ్వడం జరిగింది.లక్ష దీపోత్సవం కార్యక్రమంలో మొదటి రోజు అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగయత్ వాసులు,మహిళలు,అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# భక్తులకు కోరిన కోరికలు నెరవేర్చే కల్పవల్లి నిజాంపేట రేణుక ఎల్లమ్మ





**నిజాంపేట,నవంబర్02(సూర్యరేఖ)**కోరిన వారి కోరికలు తీర్చి కోరినవారికి కొంగుబంగారం మెదక్ జిల్లా,నిజాంపేటలో వెలసిన శ్రీరేణుక ఎల్లమ్మ,ఎల్లమ్మ తల్లి చెట్టు కింద కొలువు దీరడం ఇక్కడి ప్రత్యేకత.ఈఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడానికి తెలంగాణ ప్రజలే కాకుండా కర్ణాటక,మహారాష్ట్ర నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారిని కోరుకున్న వేడుకుంటే కోరిన కోరికలను నెరవేరుతాయని బత్తుల ప్రగాఢ నమ్మకం.శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఆదివారం, మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్నాలు వేసి ఓడి బియ్యం,బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని ఆనవాయితీగా వస్తుంది.ప్రతి ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారికి గౌడ సంఘం సహకారంతో రథోత్సవం బండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడతారు.అమ్మవారిని నమ్ముకున్న వారికి కొంగు బంగారంలా కొలుస్తారు.ఈ ప్రాంతం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే వారు అమ్మవారికి ప్రత్యేకంగా దర్శగించుకుని వెళ్తారు.అమ్మవారిని మొక్కి వెళ్తే ఏపని అయినా నెరవేర్తదని ప్రజల అపార నమ్మకం,సంతానం కాని వారికి సంతానాన్నిస్తూ భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ఇక్కడి ప్రజలు అమ్మవారిని తలుచుకోండి ఏ పని కూడా చేయరు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం తెలుగు ఉగాది సందర్భంగా అమ్మవారికి బోనాలు రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,బజార్ రంజిత్ గౌడ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,వినయ్ గౌడ్,గోపిగౌడ్,జీడి చంద్రకాంత్ గౌడ్,వినయ్తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి







**ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలి..**

**కల్వకుంట సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**నిజాంపేట,నవంబర్02(సూర్యరేఖ)**మండల పరిధి లోని కల్వకుంట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన వద్ల తేమశాతాన్ని పరిశీలించి 15శాతం మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని కాంటా చేయాలన్నారు.అలాగే తూకం ఎంత వేస్తున్నారో రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వరిధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని రైతులకు తెలిపారు.ఈ అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని, తూకం వేసినటువంటి ధాన్యాన్ని త్వరతగతిన రైస్ మిల్లులకు తరలించేలా చూడాలన్నారు.రైస్ మిల్లుల వద్ద లారీలను త్వరగా అన్లోడ్ చేసి పంపించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రైస్ మిల్ యజమానులతో పాటు సొసైటీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. రైతులు అధైర్య పడవద్దని రైతులు పండించిన ప్రతి చివరి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ గోపాల్ రెడ్డి, ఆపరేటర్ రమేష్ నాయక్,రైతులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

**ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేసుకుందాం..**

**నవజ్యోతి యూత్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తా..**

**ఎస్ఎం హుస్సేనీ ముజీబ్**





**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)**

రాజేంద్రనగర్ నా పుట్టిన ఊరు,ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తానని టిఎన్జీవోస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సేవారత్న,డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ అన్నారు.రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్,కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఆధివారం పూర్వకమిటీ ప్రతినిధులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ ముఖ్యఅతిథి హాజరై మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ కు విశాలమైన క్రీడా మైదానం ఉందన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి నిరంతరం ప్రాక్టీస్ చేయాలన్నారు.మా చిన్న తనంలో రాజేంద్రనగర్ క్రీడాకారులు రంగారెడ్డి జిల్లా స్థాయిలో బాగా రాణించేవారని గుర్తు చేసుకున్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సహకారం తీసుకుని నవజ్యోతి యూత్ క్లబ్ కమ్యూనిటీ హాల్ కు నూతన భవనం నిర్మించడాని కి ముందుకు వెళదామన్నారు.

**తాను ఏదైనా మాట ఇస్తే కట్టుబడి పనిచేస్తా..**

క్రీడా పోటీల నిర్వహణ కోసం తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు.విలువైన సమయాన్ని సెల్ఫోన్లతో కాలక్షేపం చేయవద్దని సూచించారు. త్వరలోనే రాజేంద్రనగర్ లో మహిళల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల క్యాంపు నిర్వహిద్దామని క్లబ్ నూతన కమిటీ సభ్యులకు సూచించారు. నవజ్యోతి యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు,రంగారెడ్డి జిల్లా క్రికెట్ జట్టు మాజీ అధ్యక్షులు ఎస్.జగదీశ్వర్ మాట్లాడుతూ... నవజ్యోతి యూత్ క్లబ్ అంటే క్రీడలకు ప్రసిద్ధి అని గుర్తు చేశారు.తాను కబడ్డి హైదరాబాద్ జిల్లా తరపున జోనల్ స్థాయిలో కడపలో ఆడటం జరిగిందని గుర్తు చేశారు. బ్యాడ్మింటన్ ఆడేవాడినని,రంగారెడ్డి జిల్లాకు క్రికెట్ క్యాప్టెన్ గా వ్యవహరించానని గుర్తు చేశారు. యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. క్లబ్ మాజీ కోశాధికారి,బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ మాట్లాడుతూ... నవజ్యోతి యూత్ క్లబ్ అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు.క్లబ్ మాజీ అధ్యక్షులు,ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.అమరేందర్ మాట్లాడుతూ...కమిటీలో ఉన్నా లేకున్నా యువత అందరు నవజ్యోతి యూత్ క్లబ్ అభివృద్ధిలో బాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్, ఉపాధ్యక్షులు జి.మురలీమోహన్, పి.రవీందర్ సంయుక్త కార్యదర్శులు జి.యశ్వంత్ (నాని) ఈ.శ్రీకాంత్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.హరి నాథ్ క్రీడల కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శి డి.నర్సింహ్మారాజు, కోశాధికారి ఎం.వినయ్ కుమార్,ఉపకోశాధికారి ఎం.సాయిసందీప్ మాజీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేముల వెంకటేశ్,ఎస్.వెంకటేశ్, లక్ష్మణాస్,జి.శ్రీనివాస్,ఎం.శ్రీకాంత్,శ్రీకాంత్,క్లబ్ పెద్దలు డాక్టర్ వి.శ్రీరాములు వి.లక్ష్మీనారాయణ, ఎం.ఎ నయీామ్ పి.ఈశ్వర్ వి.యాదగిరి వై.గోపాల్, కరణం యాదయ్య ముదిరాజ్ ఎ.భీమయ్య, డి.ఉమారెడ్డి ఎం.నాగభూషణం కనకమామిడి ప్రవీణ్ కుమార్,వీర్లపల్లి మహేశ్ కుమార్ వీర్లపల్లి నవీన్ కుమార్,అక్కిరాజు సుబ్బారావు,పి. ఉదయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగుచెరువు మహేశ్,అనుముల జాన్ పాల్ జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు దామరగిద్ద మండల పరిధిలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం..

**దామరగిద్ద,నవంబర్02(సూర్యరేఖ)**దామరగిద్ద మండల పరిధిలో రైతుల కోసం ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించను న్నట్లు దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.బాల్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి దామరగిద్ద మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తార న్నారు.ఉదయం 10.30 గంటలకు అయ్యవారిపల్లి, చాకలోనిపల్లిలో 11 గంటలకు,ఆశన్ పల్లిలో 11:30 గంటలకు,లోకుర్తిలో 12:15 గంటలకు, నర్సాపూర్ లో1గంటలకు, అన్నసాగర్ లో 1:30 గంటలకు,మొగల్ మడ్కలో 02 గంటలకు ప్రారంభ కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ మేరకు రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మేధో మదన సదస్సుకు జాగో బంజారా మారో నంగారా..



**కల్లూరు,నవంబర్02(సూర్యరేఖ)** నంగార బేరి లంబాడి హక్కుల పోరాట సమితి,ఎల్ హెచ్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడ్త్యా దాసురామ్ నాయక్,రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్టీ జాబితా నుంచి లంబాడిలను తొలిగించాలని కోయ గోండు వారు కుట్రలు పన్నుతున్నారని సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్,ఉపాధ్యక్షులు బానోత్ నందు నాయక్,లు అన్నారు.ఈ మేరకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...సుప్రీం కోర్టు వరకు కోయ గోండులు వెళ్లారన్నారు.ఈ అంశాలపై ఏజీ ఆఫీస్ ఎదురుగా హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ కుశ నాయక్,వైరా నియోజకవర్గం ఇంచార్జి లకవత్,నాగ్వేశ్వర్ రావు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సీపీఐ సభను విజయవంతం చేయాలి..

**సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,లు**




**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎంతో కీలకమైందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,లు అన్నారు.సిపిఐ రాజేంద్రనగర్ మండల కౌన్సిల్ సమావేశాన్ని రాజేంద్రనగర్ సీపీఐ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో సిహెచ్ నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు హాజరుకానున్న 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు.ఈ సభను విజయవంతం చేయడానికి మండలంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఖమ్మం బయలుదేరి విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని,ఇప్పటినుండే కార్యాచరణ ముందుకు సాగాలని,గ్రామ శాఖలు మండల శాఖలు సమావేశాలు సెమినార్లు నిర్వహించి భహిరంగ సభ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండలంలో ప్రజాసంఘాల బలోపేతానికి ఎప్పటికప్పుడు కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఎక్కడైతే మనం పోటీ చేయదలుచుకున్నామన్నారు.అక్కడ కార్యకర్తలు అందుబాటులో ఉండి ఇప్పటి నుండే అన్ని విధాల అభ్యర్థులు గెలిచే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,మండల కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,జిల్లా సమితి సభ్యులు కన్యగారి లక్ష్మి,మండల సహాయ కార్యదర్శి ఎస్కే షఫీ,రాజేంద్రనగర్ మండల కార్యాలయ కార్యదర్శి జి.సత్యం,చింతల్ మెట్ కార్యదర్శి సయ్యద్ ఖాజా,మండల కౌన్సిల్ సభ్యులు ఎస్.గంగారం ఎం. రామచంద్రయ్య,నాగార్జునచారి,ఎర్రబోడ కార్యదర్శి పాండు,మండల కౌన్సిల్ సభ్యులు రేష్మ,మౌనిక,బండారి శాంతమ్మ ఊర్మిళ బుజ్జి శాలిని వాణి భవాని ఎస్.కొండన్న ఆంజనేయులు ఖలీల్,ఎర్రబోడ కృష్ణ, మొగులయ్య,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో బీజేపీ అభ్యర్థిని గెలిపించండి







**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ గెలుపు ఖాయం..**

**రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోద పాండుయాదవ్**

**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోద పాండుయాదవ్ అన్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా...దీపక్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆదివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం రెహమాత్ నగర్ డివిజన్168 బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గోద పాండుయాదవ్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజల ఆశలతో ఆడుకుంటున్నాయని మండిపడ్డారు.ఈ ఎన్నికలో బిజెపి గెలుపు తథ్యమన్నారు.దేశంలో మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బిజెపిని ఆదరిస్తారని,బిజెపి అభ్యర్థి జూబ్లీహిల్స్ లో ఘనవిజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ కోఆర్డినేటర్ వెంకట్ స్వామిగౌడ్ కోఆర్డినేటర్ రెహమాత్ నగర్ కోఆర్డినేటర్ సబరీత్ సింగ్.కిరణ్ బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల3న జరిగే విద్యాసంస్థల బంద్‌కు (పిడిఎస్ యు)సంపూర్ణ మద్దతు







**నారాయణపేట,నవంబర్02(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో 8,500కోట్ల స్కాలర్శిప్,రీయింబర్స్‌మెంట్ బకాయలను వెంటనే విడుదల చేయాలని (పి.డి.ఎస్.యు)జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు.ఈ నెల3 నుండి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం చేపట్టిన విద్యా సంస్థలబంద్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు)సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ "భగత్ సింగ్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ కళాశాలలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పై ఆధారపడి నడుస్తున్నవే,అలాంటి కళాశాలలో వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి విద్యని అభ్యసిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉన్నది.ఇప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 8,500 కోట్లు పెండింగ్లో ఉన్నవి నేటికీ ప్రభుత్వం విడుదల చేయడం లేదు.అప్పుడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పెండింగ్ స్కాలర్షిప్ ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే క్లియర్ చేస్తామని చెప్పిన ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు విప్పడం లేదంటే ప్రభుత్వ విద్యపై వారికి ఉన్న స్రవంతి ప్రేమను చూపిస్తున్న పరిస్థితి స్పష్టంగా అర్థం అవుతున్నది. సంవత్సరాల తరబడిస్కాలర్షిప్ ఫీజురియంబర్స్మెంట్ బకాయిలురాక కళాశాలలో మూసి వేసుకునే పరిస్థితికి నెట్టబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడానికి ఈ నెల3 నుండి కళాశాలల యాజమాన్యం అసోసియేషన్ బంద్ కు పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించకుండా కళాశాలలపై విసిటింగ్ పేరుతో దాడులకు పూను కోవడం సరైనది కాదు.నిధులు లేవంటూ లక్షల కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తూ, విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ,పైసలు ఉన్నోడు చదువుకోవాలి,పైసలు లేనోడు పని చేసుకోవాలనే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతికాదని హెచ్చరిక చేశారు.ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం దిగివచ్చి పెండింగ్లో ఉన్నస్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదలచేసి, కళాశాలల యాజమాన్యంకు,పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో (పి.డి.ఎస్.యు)జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్,జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా నాయకులు సురేష్,నాయకులు మైపాల్,మణికంఠ,గురురాజుతోపాటు తదితదారులు పాల్గొన్నారు.

# స్వీయ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి





**శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన వైద్య శిభిరంలో వైద్యులు..**

**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ స్వీయ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని దంత వైద్యులు డాక్టర్ అర్జియా,కంటి వైద్య నిపుణులు డాక్టర్ సకీనా,గైనకాలజిస్ట్ డాక్టర్ అనూష,లు అన్నారు.ఆదివారం శ్రీచైతన్య స్కూల్ ఆవరణలో ఫిట్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా ర్యాలీ,కంటి పరీక్షలు,దంత పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శరీరంలోని అన్ని భాగాలలోకెల్ల కళ్ళుఅతి ముఖ్యమైనవని,కంటి చూపు ఆరోగ్యంగా ఉండటం కోసం ఆకుకూరలు,పాలు,క్యారెట్ ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు.కంటి పరీక్షలు కూడా నిర్వహించి అవసరమైన విద్యార్థులకు కళ్ళజోళ్లను కూడా అందించడం జరిగిందన్నారు.ప్రతిరోజు పళ్ళు,నోటిని సంరక్షించుకోవాలని సూచించారు. దీని కోసం రోజా రెండుసార్లు బ్రష్ చేస్తే చిగుళ్ళు బలంగా ఉంటాయని చెప్పారు.దంత పరీక్షలు నిర్వహించారు.బాలికలకు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని చెప్పారు.ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని ఫాస్ట్ పుడెక్కు దూరంగా ఉండాలని సూచించారు.ఆరోగ్యంగా ఉండటం కోసం



ప్రతిరోజు వ్యాయామం చేయాలని విద్యార్థులకు సూంచించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ రాజేంద్ర,సిసిఏ ఇంచార్జ్ శిఖలేసి,బ్యాచ్ ఇన్ చార్జ్ రాజు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ..

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి,మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**కల్లూరు,నవంబర్02(సూర్యరేఖ)** సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సత్తుపల్లి మున్నూరు కాపు సంఘం,వంగవీటి మోహనరంగా యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా ఏర్పాటు చేశారు.ఏడు అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా తనయుడు,మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ,తో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మల పండుగ..



**మందమర్రి,నవంబర్02(సూర్యరేఖ)**సమాధుల దగ్గర ప్రత్యేక ప్రార్ధనలు చేయడం ద్వారా మరణించిన తమవారి ఆత్మలకు దేవుని సన్నిధిలో శాంతి చేకూరాలని క్రైస్తవులు ఆత్మల పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల వెనుక గల క్రైస్తవ స్మశాన వాటికలో కుటుంబ సభ్యుల మృతుల జ్ఞాపకాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు ప్రతి ఏటా జరుపుకునే సమాధుల పండుగను (ఆల్ సోల్స్ డే)ఆదివారం ఘనంగా నిర్వహించారు.చితికిన తమ వారి సమాధులను రంగు రంగు పువ్వులతో అలంకరించి, సమాధుల వద్ద కొవ్వొత్తులు అర్పించి,పన్నీరు చల్లి అంజలి ఘటించి స్మరించుకున్నారు.అనంతరం కొవ్వొత్తులు వెలిగించి,వారి ఆత్మలకు శాంతి కలగాలని బైబిల్ పఠనం,భక్తి గీతాలతో ప్రార్థనలు చేశారు.అనంతరం సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ జెర్మీయా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సునీల్ కుమార్,రాజశేఖర్, పద్మారావు,సామ్యూల్,క్రాంతికిరణ్,క్రిస్టఫర్, మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మంగళ కైసిగా యాగం..





**మందమర్రి,నవంబర్ 02(సూర్యరేఖ)** మంగళ గ్రహం ప్రభావాలు,దోష నష్టాలు,శుభం, విజయం కోసం శుభకరమైన మంగళ కైసిగా యాగాన్ని వైభవంగా నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఆదేశాల మేరకు మన గుడి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో మిత అయ్యల్వార్ కుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళ కైసిక ద్వాదశి యాగాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు దేవత మూర్తులతో అలంకరించిన పల్లకి సేవను పట్టిన పురవీధుల గుండా ఊరేగించారు.అనంతరం ఆలయంలో గణపతి హోమం,గౌరీ నవగ్రహాలు,అష్టోత్తర పూజలతో పాటు హోమం నిర్వహించారు.ఆలయ అర్చకులు గోవర్ధనగిరి అనంతరాచార్యులు శ్రీకరాచార్యులు, హరి,ల ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో కులస్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కుల్సా సంఘం జిల్లా అధ్యక్షులు నాగవెల్లి వెంకటస్వామి,గౌరవాధ్యక్షులు ధర్మపురి నర్సయ్య,ప్రధాన కార్యదర్శి సాత్వాడి విజయ్, సహాయ కార్యదర్శి ధర్మపురి శ్రీనివాస్,రమేష్, మహిళా భక్తులు,కులస్తులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఆందోళనలను జయప్రదం చెయ్యండి

**డిమాండ్ల సాధనకు ఈనెల 8న జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా..**
**ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్**

**మందమర్రి,నవంబర్02(సూర్యరేఖ)** కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఆందోళనలను జయప్రదం చెయ్యాలని గుర్తింపు సంఘం ఏఐటి యుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో కార్మికు లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార కొరకు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియూసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఈనెల 8న అన్ని జీఎం కార్యాలయల ఎదుట నిర్వహిస్తున్న ధర్నాలో కార్మిక వర్గం కదలి రావాలని ఆయన కోరారు.గత మార్చి నెల నుండి ఇప్పటివరకు ఎనిమిది నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని,మెడికల్ ఇన్వాలిడేషన్ ఐన ఉద్యోగుల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మూడుసార్లు స్ట్రక్చర్ సమావేశాలు జరగగా ఇందులో ఒకసారి సిఅండ్ ఎండితో,రెండుసార్లు డైరెక్టర్లతో సమావేశాలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదనీ మండిపడ్డారు. వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఇన్వాలిడేషన్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలుకు కమిటీ వేసి పరిష్కరిస్తామన్న హామీ హామీగానే మిగిలిందని, అలవెన్స్ లపై విధిస్తున్న పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ ను కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి యాజమాన్యం భరించాలని,మారు పేర్లను పరిష్కరిస్తామన్న యాజమాన్యం ఇప్పటికీ పరిష్కరించక మౌనం వహిస్తుందని,డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరొక అవకాశం కల్పించాలని దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని రాజకీయ జోక్యంతో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీని అభాసుపాలు చేయాలని చూస్తుందని అన్నారు. సంవత్సరానికి 150 మాస్టర్లు చేయాలని,చేయని పక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామన డం సరైన పద్ధతి కాదని, కష్టంతో కూడుకున్న బొగ్గు గనులలో150 మాస్టర్ల విధానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పైన తెలిపిన సమస్యలపై మరొక్కసారి సీఎన్ఎండిని కలిసి పై సమస్యలు పరిష్కరించండని కోరుతామని



తెలిపారు.సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లపై 8న జిఎం కార్యాలయాల ఎదుట ధర్నాను నిర్వహిస్తున్నామని అయినప్పటికీ సమస్యలు పరిష్కారించని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని జనవరి నెలలో నిరవధిక సమ్మెకు ఏఐటియుసి సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ,బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం,జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,మైనింగ్ స్టాఫ్ నాయకులు గోపతి సత్యనారాయణ,సీనియర్ నాయకులు చిప్ప నరస య్య,లింగయ్య,జెట్టి మల్లయ్య,ఏరియా నాయకులు సీవీ రమణ,ఎగ్గెటి రాజేశ్వరరావు, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,అంతోని దినేష్,సిపిఐ నాయకులు కామెర దుర్గరాజు,ఫిట్ కార్యదర్శులు, మద్రి కుమార్,కలువల శ్రీనివాస్,కే.ఓదెలు యాదవ్, పారిపల్లి రాజేశం,కాసం సమ్మయ్య రాహుల్ పాషా హేమ చందు,సునీల్,తదితరులు పాల్గొన్నారు.

# గంగిదేపాడు సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**కల్లూరు,నవంబర్02(సూర్యరేఖ)** తల్లాడ మండల ము గంగిదేపాడు సొసైటీలో సన్నరకం వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార పరమతి సంఘం లిమిటెడ్ గంగిదేవి పాడు వారి ఆధ్వర్యంలో తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ...ఈ ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి ప్రభుత్వ కనీసం మద్దతు ద్వారా గ్రేడు సన్నరకం క్వింటాకు రూ.2389,కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు రూ.2368 ప్రకటించిందని అన్నారు.రైతు సోదరులు వరి పంటకు కనీసం మద్దతు ధర కచ్చితంగా పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త,తాలు,మట్టి పెడ్డలు,రాళ్లు లేకుండా శుభ్రపరచుకోవాలన్నారు. గరిష్ట తేమ17 శాతం ఉండాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చెల్లింపుల్లో మధ్యవర్తుల ప్రమేయం ఏ మాత్రం అసాధ్యం లేకుండా ఆన్లైన్ విధానాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శం నిలిచిందని కనీస మద్దతు ధర రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆన్లైన్ ద్వారా డబ్బులు నేరుగా రైతు బ్యాంకు ఖాతాలోకి ధాన్యం డబ్బులు జమ చేయబడుతున్నాయని వెల్లడించారు.రైతు సోదరులు దళారుల నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని నమ్మి లాభాలు పొందాలని రైతులనుద్దేశించి చెప్పారు.ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోర్ల గంగారావు,వైస్ చైర్మన్ కాపా సుధాకర్,పిఎసిఎస్ గంగిదేవి,పాడు చైర్మన్ తూమ్ వీరభద్రరావు గణేశుల రవి,కొమ్మినేని ప్రభాకర్ రావు సొసైటీ డైరెక్టర్లు,వ్యవసాయ ఉన్నతాధికారులు సీఈఓ ఏపూరి మురళి,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,రైతు సోదరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు..**
**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల,నవంబర్ 02(సూర్యరేఖ)** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహి రంగ ప్రదేశాల్లో మద్యం సేవించి పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణ మించిందని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపా రు.ఈ నిషేధాజ్ఞలు నవంబర్1నుండి డిసెంబర్ 1వ తారీఖు వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని తెలిపారు. (భారతీయ న్యాయ సంహిత)బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘిం చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిపి హెచ్చరించారు.

**డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్,లలో డీజే సౌండ్,ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగిం చమని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని సిపి తెలిపారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్,లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించామని,వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపిల అనుమతి పొందాలని సూచించారు.ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషే ధాజ్ఞలు నవంబర్ 1 నుండి డిసెంబర్ 1వ తారీఖు వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావంఈ కాలం పరిమితి పొడిగించబడే అవకా శం ఉందని అన్నారు.(భారతీయ న్యాయ సంహి త) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.


**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి,



మంచిర్యాల జోన్ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్7(1),2016,యాక్ట్,22 (1)(ఎ)నుండి (ఎఫ్),22(2)(ఎ)(బి),22(3)సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఎన్ఓ 9వ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం నవంబర్ 1 ఉదయం గం.6 నుండి డిసెంబర్ 1 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని తెలిపారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు ర్యాలీలు రాస్తారోకోలు, సభలు,సమావేశాలు నిర్వహించకూ డదని,పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని,బంద్,ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు కార్యాల యాలను మూసి వేయాలని ఒత్తిడి,బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తు న్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## ముదిరాజ్ యూత్ కమిటీకి నూతన అధ్యక్షుడిగా దేవుని రంజిత్..



**రామయంపేట,నవంబర్02(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని ముదిరాజ్ యూత్ కమిటీ నూతన అధ్యక్షుడిగా దేవుని రంజిత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువకులు స్వచ్ఛందంగా పాల్గొన్న ఎన్నికల ప్రక్రియలో రంజిత్ విశ్వాసం గెలుచుకున్నారు.సుమారు 300 మంది యువకులు ఈ కార్యక్రమంలో హాజరై,సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేవుని రంజిత్ మాట్లాడుతూ..."యువత శక్తి సమాజ మార్పుకు మూలాధారం..ముదిరాజ్ సమాజ అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు,అవగాహన కార్యక్రమాలు, విద్యా మరియు ఉపాధి అవకాశాల కల్పనలో ముందుండి పనిచేస్తానని" తెలిపారు. కమిటీ నాయకులు మాట్లాడుతూ...రంజిత్ నాయకత్వంలో యువత స్ఫూర్తితో సమాజ అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక..



**రామాయంపేట,నవంబర్02(సూర్యరేఖ)** రామాయంపేట బేడా నం.4 మున్నూరు కాపు సంఘం 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు దేమె యాదగిరి ఆధ్వర్యంలో స్థానిక సీతయ్య దేవాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల ప్రక్రియ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బీర రామచంద్రం, ఉపాధ్యక్షులుగా కర్ల వెంకటేశం,కార్యదర్శిగా బీర కిషన్,సహాయ కార్యదర్శిగా లాల నాగరాజు, కోశాధికారిగా బీర రాము,లు బాధ్యతలు స్వీకరించారు.అలాగే ఆడిటర్లుగా బీర బిక్షపతి,బీర బాలచంద్రం ఎంపికయ్యారు.సలహాదారులుగా బీర స్వామి,బీర ఆంజనేయులు,కస్తూరి శేకర్,అల్లాడి శామ్ రాజు,గాజుల రాజు,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేమె యాదగిరి మాట్లాడుతూ..."సంఘం ఐక్యతే శక్తి.కొత్త కమిటీ సమాజ అభివృద్ధి,యువత శ్రేయస్సు,విద్యా ప్రోత్సాహం వంటి అంశాలపై చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన పెద్దలు,యువ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి..



**మంచిర్యాల,నవంబర్02(సూర్యరేఖ)** సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగులు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.శనివారం జిల్లా కేంద్రం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కే కాలనీలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ...గత 26సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను,కరువు భత్యంతో కూడిన పెన్షన్ ను 50శాతం పెంచాలని,అధికారులకు మాదిరిగానే వైద్య ఖర్చుల నిమిత్తం విశ్రాంత ఉద్యోగులకు కూడా సిపిఎమ్మార్ఎస్ మెడికల్ హెల్త్ కార్డు25 లక్షల వరకు అందించాలని,2016 నుండి పెరిగిన గ్రాడ్యుటి 20 లక్షలు విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని,అలాగే ఏరియా ఆసుపత్రిలో ఉచితంగానే వైద్యం అందించాలని,సింగరేణిలో మారు పేర్లు సరి చేయాలని,మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని,విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,సీనియర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు ఏ.గంగయ్య, నాయకులు బెక్కెం రాములు,భూపతి మల్లయ్య,బి. కొమురయ్య,ఏ.పోశం,కే.బుగ్గయ్య,జి.బుచ్చయ్య,కె. చారి లచ్చయ్య డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 3 నవంబర్ 2025

# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి




**హామీలు అమల్లో సర్కారు విఫలం..**
**ఆరు గ్యారెంటీలా పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్:**
**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక..**
**పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్02(సూర్యరేఖ)** ప్రజలు బీఆర్ఎస్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి అన్నారు.ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని మండిపడ్డారు.అందుకే తిరిగి ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పట్లోల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగిపోతున్నవారు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని



చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని,ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు.కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. హామీల అమల్లో విఫలమైన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో రోజురోజుకు బలపడుతుందన్నారు.బీఆర్ఎస్ నాయకత్వంపై ప్రజలు తిరిగి చూస్తున్నారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను తీవ్రంగా మోసం చేశారని అన్నారు.ఒక్కొక్కరుగా పార్టీకి మద్దతు పెరుగుతుందని వివరించారు.ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని కార్తీక్ రెడ్డి విమర్శించారు. ఒండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు,గాలికి వదిలేసిన హామీలను ప్రజలకు గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అంది సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు కష్టాలు నెలకొల్పిందని ఆరోపించారు.రాబోయేది బీఆర్ఎస్ సర్కారేనని ధీమా వ్యక్తం చేశారు. సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి మొహమ్మద్ అక్రమ్,మొహమ్మద్ సలీం మొహమ్మద్ సాజిద్ బాబా,రియాజ్ మోసిన్ బీఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం షాజది రజియా రాధా మొహబూబ్ షకీల్ అసిఫ్ ఆశ్రఫ్,సోహైల్ తదితరులు పార్టీలో చేరారు.

# డివిజన్ల పంచాయితీ మొదటికి!

## తెరపైకి మళ్లీ పునర్విభజన సమస్య
## కోర్టు బాటలో మరికొందరు
## అప్పటి బల్దియా అధికారుల్లో గుబులు

**కరీంనగర్ :** నగరపాలకసంస్థ డివిజన్ల పునర్విభజన పంచాయితీ మళ్లీ మొదలైంది. అశాస్త్రీయంగా పునర్విభజన చేశారంటూ సామాజిక కార్యకర్త మహమ్మద్ అమీర్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టడంతో ఈ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. అదే బాటలో మరికొంతమంది నాయకులు కోర్టును ఆశ్రయించేందుకు ప్రయత్నం చేస్తుండడం హాట్‌టాపిక్‌గా మారింది. దీంతో అప్పట్లో డివిజన్ల పునర్విభజనలో కీలకంగా ఉన్న నగరపాలకసంస్థ అధికారుల్లో గుబులు మొదలైంది. 60 డివిజన్లతో ఉన్న కరీంనగర్, ఆరు గ్రామాలు, ఒక మున్సిపాలిటీ విలీనంతో 66 డివిజన్లుగా మారడం తెలిసిందే. దీంతో గత జూన్‌లో 66 డివిజన్లను పునర్విభజించారు. కొంతమంది మాజీ కార్పొరేటర్లు, రాజకీయ నాయకులకు లబ్ధిచేకూర్చే విధంగా డివిజన్లు పునర్విభజించారంటూ అప్పట్లోనే ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చాయి. డివిజన్ల పునర్విభజనలో కీలకంగా వ్యవహరించిన పట్టణ ప్రణాళిక అధికారుల్లో ఒకరిద్దరు సదరు నాయకులతో కుమ్మక్కయ్యారనే ప్రచారం ఉంది. తమకు అనుకూలంగా ఉన్న కాలనీలు, ఇళ్లను ఒకే డివిజన్‌లో చేర్చేందుకు సదరు అధికారులను మచ్చిక చేసుకోవడం, ఆ అధికారులు కూడా ఆ విధంగా మార్చిన ఉదంతాలు చోటుచేసుకొన్నాయి. కొంతమంది మాజీ కార్పొరేటర్లు, నాయకుల ఇళ్లలో కూర్చొని డివిజన్ల హద్దులు నిర్ణయించినట్లు పలువురు ఆశావహులు ఆరోపించారు కూడా. డివిజన్ మ్యాప్‌ను ముందు పెట్టుకొని తమ డివిజన్ ఏ విధంగా ఉండాలో నాయకులు మ్యాప్‌పై గీసిన వాటినే సదరు అధికారులు రాసినట్లుగా అప్పట్లో ఫిర్యాదులు వచ్చాయి. గెజిట్ నోటిఫికేషన్ వచ్చాక ఏం చేసేది లేకపోవడంతో ఆశావహులంతా మిన్నకుండిపోయారు.



అధికారులు కూడా అంతా సక్రమంగానే చేశామంటూ ప్రకటనలు చేసి చేతులు దులుపుకొన్నారు.

### కోర్టుకు వెళ్దామా?

డివిజన్ల పునర్విభజన సందర్భంగా రహదారులను, భౌగోళిక పరిస్థితులను కూడా చూడాలని మార్గదర్శకాలు ఉన్నాయి. కొన్ని డివిజన్లలో రోడ్డు దాటి ఇండ్లను తీసుకోవడం, ఎంపిక చేసిన ఇళ్లను మాత్రమే తమ డివిజన్లలో కలపడం జరిగింది. కళ్ల ముందు అక్రమ పునర్విభజన కనిపిస్తున్నా, అధికారుల తీరుతో ఏమీ చేయకుండా పోయారు. ఇప్పుడు హైకోర్టు విచారణకు స్వీకరించడంతో, బాధిత నాయకులు కూడా అదే బాట పట్టేందుకు మొగ్గుచూపుతున్నారు. తాము కూడా కోర్టుకు వెళితే ఎలా ఉంటుందని న్యాయసలహాలు తీసుకుంటున్నారు. ఇదే కేసులో ఇంప్లీడ్ అయ్యేందుకు అవకాశం ఉందా అనేది చర్చిస్తున్నామని, కోర్టుకు వెళ్తేనే న్యాయం జరిగే అవకాశం ఉందంటూ ఓ మాజీ కార్పొరేటర్ వ్యాఖ్యానించారు. గెజిట్ వచ్చాక ఎలాంటి మార్పు ఉండదని మరికొంతమంది కొట్టిపారేస్తున్నారు.

### అధికారుల్లో గుబులు

కొంతమంది మాజీ కార్పొరేటర్లు, నాయకుల కోసం మార్గదర్శకాలను ప్రక్కనపెట్టి డివిజన్లను మార్చిన అధికారుల్లో గుబులు మొదలైంది. అప్పట్లోనే తీవ్ర ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినా, డీలిమిటేషన్ పూర్తయి, గెజిట్ కూడా రావడంతో ఆ అధికారులంతా ఊపిరిపీల్చుకున్నారు. తాజాగా హైకోర్టులో విచారణకు రావడం, మరికొంతమంది అదే బాటలో వెళ్లే అవకాశం ఉండడంతో సదరు అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ కోర్టు ఆదేశాలతో లోతుగా వెళితే తమ చేతివాటం బయటపడేందుకు చాలా ఘటనలు ఉన్నాయంటూ, తమ పరిస్థితి ఏమిటోనంటూ సహచర అధికారుల వద్ద వాపోతున్నారు. ఏదేమైనా ముగిసిందనుకున్న పునర్విభజన పంచాయితీ, మళ్లీ కోర్టు రూపంలో మొదలవడం తీవ్ర సంచలనంగా మారింది.

# కురుమూర్తి సన్నిధిలో.. నల్లమలరాజాల సందడి

**జాతరలో చుక్కల పశువులకు డిమాండ్**
**తూర్పుజాతి సంతతిగా కొనుగోలుకు రైతుల ఆసక్తి**
**రూ.లక్షల్లో వెనకేసుకుంటున్న వ్యాపారులు**

నల్లమల అటవీ ప్రాంతంలోని దోమలపెంట, మద్దిమడుగు, ఈగలపెంట, మన్ననూరు, కర్నూలు జిల్లాలోని ఆత్మకూరు వంటి ప్రాంతాల నుంచి వచ్చే ఆవులు, ఎద్దులు, దూడలే ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. నల్లమల కొండల్లో తిరిగే ఈ జీవాలు వాతావరణంలో చోటు చేసుకొనే అన్ని కఠిన పరిస్థితులను తట్టుకొని మనుగడ సాగిస్తాయి. అడవుల్లో ఉండే రాళ్ల మధ్య ఇవి మేత కోసం తిరుగుతుండడంతో కాళ్ల గిట్టలు బలంగా ఉంటాయి. తీవ్రమైన చలి, ఎండ నుంచి కాపాడుకునేందుకు శరీరం, కండరాలను దృఢంగా ఉంచుకుంటాయి.

### ధైర్యానికి, పట్టుదలకు ప్రతీక

నల్లమల జీవాలు కేవలం పాల కోసమే కాకుండా వ్యవసాయంలో కూడా రైతుకు తోడుగా ఉంటాయి. ఈ తూర్పుజాతి పశువులు ధైర్యానికి, పట్టుదలకు ప్రతీకగా నిలుస్తాయి. దట్టమైన అడవుల్లోని మృగాలతోనూ పోరాడే శక్తి, తమ యజమానిపై విశ్వాసంగా ఉండడం ఈ పశువులను ప్రత్యేకంగా నిలిచేలా చేస్తున్నాయి. సుమారు 45 ఏళ్లుగా ఈ పశువుల సంత కురుమూర్తి జాతరలో సాగుతుండగా.. నల్లమల నుంచి వచ్చే జీవాలను కొనుగోలు చేసేందుకు రైతులు ఆసక్తి చూపిస్తారు. చుక్కల ఆవులు, దూడలు, ఎద్దులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. చుక్కలతో ఉండే ఆవులు అదృష్టాన్ని తెస్తాయని అన్నదాతలు నమ్ముతారు. వీటి క్రయవిక్రయాల ద్వారానే వ్యాపారులు రూ.లక్షల్లో వేనకేసుకుంటారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

### రెండు రోజులే..

కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు, జాతర కేవలం భక్తి ప్రపత్తులకే పరిమితం కాకుండా.. పశువుల పండువగాను విరాజిల్లుతోంది. ఒకవైపు శ్రీకురుమూర్తిస్వామి ఆలయం వద్ద భక్తుల రద్దీ.. గోవింద నామస్మరణ మార్మోగితే.. మరోవైపు పశువుల సందడి.. చిరు వ్యాపారుల హడావుడి.. ఇలా అన్నీ కలిసి సజీవ చిత్రమై కనిపిస్తాయి.

### రాజసం ఉంటుంది..

నల్లమల నుంచి వచ్చే చుక్కల ఆవులు, ఎద్దులను చూడగానే అందులో రాజసం కనిపిస్తుంది. వాటి కళ్లలో ధైర్యం ఉంటుంది. బలమైన ఎద్దు పొలంలో దిగి.. దుక్కి దున్నితే మట్టి కుంకుమలా మారాల్సిందే. అందుకే రైతులు రూ.వేలు ఖర్చు చేసి చుక్కల ఎద్దులు, ఆవులను కొనుగోలు చేస్తారు. మేం చిన్నతనం నుంచే ఈ వ్యాపారంలో ఉన్నాం. మా నాన్న



కూడా ఇలానే జాతరకు పశువులు తీసుకొచ్చేవారు. ఇప్పుడు ఈ జాతర మా కుటుంబ సంప్రదాయం మారింది. నల్లమల ఆవు అమ్మినప్పుడు మేము దానిని దేవతలకే సమర్పించినట్లుగా భావిస్తాం. జాతర ప్రారంభమైన మొదటి రెండు రోజులే పశువుల సంత ఉంటుంది. కొందరు వ్యాపారులు కురుమూర్తిస్వామి గుడిలో మొదట పూజలు చేసి.. తర్వాతే పశువుల విక్రయానికి దిగుతారు. పశువును కొన్న రైతు దానికి తలపాగ చుట్టి.. బెల్లం ముక్కతో మొదటి పూజ చేసి.. ఈ ఏడాది పంట బాగుండాలి అని స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ పశువులను రైతులు తమ కుటుంబ సభ్యుడితో సమానంగా ఆదరిస్తారు. 45 ఏళ్ల చరిత్రలో ఇది కేవలం సంత మాత్రమే కాకుండా.. ఈ ప్రాంత రైతుల సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తోంది.

## నేటి విద్యార్థులే రేపటి పౌరులు..

**ఎస్సై చైతన్య కిరణ్**




**అందోల్,నవంబర్02(సూర్యరేఖ)** నేటి విద్యార్థులే రేపటి పౌరులని ఎస్సై చైతన్య కిరణ్ అన్నారు.ఆదివారం ప్రభుత్వ పాఠశాల,హాస్టల్ రైకోడ్ విద్యార్థులతో పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...విద్యలో మంచి భవిష్యత్తు,క్రీడల్లో మంచి ఆరోగ్యమని,అవి రెండు విద్యార్థుల జీవితానికి రెండు కళ్ళు అని అన్నారు. పుస్తకాల పక్కన క్రీడలు కూడా ఉండాలని,కేవలం మార్కులు కోసం కాకుండా శిక్షణ క్రమశిక్షణ వ్యక్తిత్వ వికాసం కోసం చదవాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే ఇవ్వవు టీమ్ వర్క్,సపోర్ట్ ఆత్మవిశ్వాసం కూడా పెంచుతాయని చెప్పారు.ప్రతి రోజూ 2 గంటలు మాత్రమే ఫోకస్ చేసి చదివినా మొబైల్,సోషల్ మీడియా దూరంగా పెట్టి చేస్తే ఫలితం ఖచ్చితమని సూచించారు.ప్రతి విద్యార్థి రోజుకు కనీసం1గంట ఫిజికల్ యాక్టివిటీ ఆటలు,రన్నింగ్,యోగా,సైక్లింగ్ ఏదైనా తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. అందరూ బాగా చదివి మంచి స్థానాల్లోకి రావాలన్నారు. నేటి విద్యార్థులు రేపటి నాయకులని,సమాజాన్ని ముందుకు నడిపే వారని అన్నారు.స్వీయ నమ్మకం ఉంటేఏ లక్ష్యం అయినా సాధ్యమని విద్యార్థులను ఉత్తేజపరిచారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు

**సీఐటీయు జిల్లా కార్యదర్శి**





**తాండూర్ :** దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. తాండూర్ మండలం కేంద్రంలోని హమాలీ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నవంబర్ 15, 16న జరుగనున్న సీఐటీయూ 3వ జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులకు అనుగుణంగా వారికి లాభాలు చేకూర్చే విధంగా లేబర్ కోడ్స్ అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జీవో 282 ను తెచ్చిందని, పని గంటలు తగ్గించాల్సిన ప్రభుత్వమే పని గంటలు పెంచుతూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ రద్దుకు ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారానికి జిల్లా మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు సంకె రవి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, గ్రామ పంచాయతీ, కార్మికులు మహమ్మద్ ఆకలి అలీ, బాబా అక్బర్ అలీ, రైస్ మిల్ అండ్ బజార్ హమాలి సంఘం నాయకులు కార్మికులు చింతపురి లక్ష్మణ్, తాండూర్ మల్లేష్, తొగరి శ్రీను, కొప్పుల స్వామి, కొమ్మ శంకర్, పుర్ర రాగులయ్య, బుద్ధార్థి శంకర్, ఐ శంకర్, కొండు రాగులు, రాజయ్య, పూదరి తిరుపతి, పుట్ట రమణ, కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నిరసన



**తాండూర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూర్‌పై, దేశ సైనికులపై చేసిన వ్యాఖ్యలు సైనికులను అవమానించడమేనని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తాండూరు మండల కేంద్రంలోని ఐబీ సెంటర్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సైనికులు తమ కుటుంబాలను వదిలి రాత్రనకా, పగలనకా దేశానికి సేవ చేస్తా ఉంటే రేవంత్ రెడ్డి వారి సేవలను గుర్తించకపోగా వారిని అవమానిస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే దేశ సైనికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పిన విషయం ముఖ్యమంత్రికి తెలియదా అని అన్నారు . జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఓట్లు వేస్తేనే ప్రభుత్వ పథకాలు కొనసాగుతాయని మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి ఓటమికి నిదర్శనమని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవ రాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శులు పుట్ట కుమార్, మామిడి విగ్నేష్, మండల ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి గాదే రాజేశం, మండల నాయకులు ఆవుల చందు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# హైప్ పెంచుతున్న అజయ్ ది బ్రెయిన్ లుక్స్.. ఇంతకీ ఏం ప్లాన్ చేస్తున్నాడేంటి..?

నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతోపాటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా స్టార్ హీరోల సినిమాల్లో నటించి యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అజయ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ది బ్రెయిన్. సస్పెన్స్, క్రైం కథల కోసం తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తుంటారని తెలిసిందే. ది బ్రెయిన్ కూడా ఇదే జోనర్‌లో వస్తోంది. అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో అజయ్, తన్విక, బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయ చంద్ర నాయుడు, రవి కాలే, జ్యోతి నటిస్తున్నారు. ది బ్రెయిన్ షూటింగ్ చిత్తూరు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతోంది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని క్రైం సస్పెన్స్ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని డైరెక్టర్ అశ్విన్ కామరాజ్ కొప్పాల. కేసులను ఇన్వెస్టిగేషన్ క్రమంలో సీరియస్‌గా కనిపిస్తున్నట్టు ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మెదడుకు పుస్తెల తాడు వేలాడుతుండగా.. పైనుంచి మోలను సుత్తెతో మెదడులోకి కొడుతున్న స్టిల్ కంటెంట్‌లో ఏదో కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు చెబుతోంది.

## ట్రెండ్ సెట్ చేసేందుకు పృథ్వీరాజ్ సుకుమారన్ రెడీ విలాయత్ బుధ షూటింగ్ ఎక్కడ జరుగుతుందో తెలుసా?



తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు పృథ్వీరాజ్ సుకుమారన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ ఫొటో రూపంలో నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రానికి జేక్స్‌బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ క్రేజీ కంపోజర్ ట్రెండ్ సెట్టింట్ సాంగ్‌ను రెడీ చేస్తున్నాడు. ప్రస్తుతం విలాయత్ బుధ ప్రోమో సాంగ్ షూటింగ్‌ను కోచిలో షూట్ చేస్తున్నారు. త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుందని తెలియజేశారు మేకర్స్. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో విడుదల చేసిన టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.






# పెళ్లి తర్వాత లైఫ్‌లో థ్రిల్ కావాలా?.. అయితే టీజర్ చూసేయండి!

టాలీవుడ్ హీరో ప్రియదర్శి పులికొండ నటిస్తోన్న తాజా చిత్రం 'ప్రేమంటే' ఈ మూవీతో నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. థ్రిల్ ప్రాప్తిరస్తు అనేది సబ్ టైటిల్. ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా కనిపించనుంది. లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ చిత్రాన్ని జాన్వి నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మించారు. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తే పెళ్లి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత నా లైఫ్ థ్రిల్లింగ్‌గా ఉండాలి అంతే అని హీరోయిన్ చెప్పే డైలాగ్‌తో కథేంటో అర్థమవుతోంది. ఫుల్ లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమా నవంబర్ 21న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ ?మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చారు.

# మహేశ్ బాబు సినిమా ఈవెంట్.. ఓటీటీలో లైవ్

మహేశ్‌బాబు అభిమానులు గుంటూరు కారం సినిమా తర్వాత ఆయన్ను వెండితెరపై మళ్లీ చూసేందుకు ఆశ పడుతున్నారు. ఈ క్రమంలో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న %జూవీదీ%29 ప్రాజెక్ట్ అప్‌డేట్ కోసం వారు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే నాలుగు షెడ్యూల్ పైగానే పూర్తి చేసుకుంది. ఒరిస్సా, కెన్యా, వంటి ప్రదేశాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంది. నైరోబి, టాంజానియాల్లో కొత్త షెడ్యూల్ కోసం ప్లాన్ చేస్తోంది. అయితే, నవంబర్ 16న సినిమా టైటిల్‌తో పాటు మహేశ్ ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నారు. అందుకోసం గ్రాండ్‌గా ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ూవీదీ%29 ప్రాజెక్ట్ గురించి నవంబర్ 16న హైదరాబాద్‌లో ఒక భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేయాలని రాజమౌళి ఉన్నారట. సినిమా టైటిల్ గ్లింప్స్ వీడియోను ఆవిష్కరించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయనున్నారని తెలుస్తోంది. అయితే, ఈ కార్యక్రమాన్ని అందరూ చూసేందుకు వీలు ఉండేందుకు ప్రముఖ %ుు% ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనుందట. ఈ అంశం గురించి త్వరలో అధికారికంగా ప్రకటన కూడా రావచ్చని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మహేష్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా , పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్స్‌తో పాటు మరికొందరు సెలబ్రిటీలు పాల్గొననున్నారని సమాచారం. ఇండియన్ సినిమా చరిత్రలో ఇప్పటివరకు చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి చూపించబోతున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2027 ప్రారంభంలో విడుదల చేయాలని చూస్తోంది.







# ఈ అవార్డ్ నా అభిమానులకు అంకితం

ప్రతిష్టాత్మక అవార్డ్‌ను తన అభిమానులకు అంకితమిస్తున్నానని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇలాంటి ?అరుదైన గౌరవమిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది అవార్డులు పొందిన వారికి హృదయపూర్వక అభినందనలు చెబుతూ ఐకాన్ స్టార్ ట్వీట్ చేశారు. 2024 ఏడాదిగానూ ప్రకటించిన దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ?అవార్డులను తాజాగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల్లో మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. అంతేకాకుండా పుష్ప-2 మూవీకి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవీశ్రీ ప్రసాద్ అవార్డ్ దక్కించుకున్నారు. ఈ అవార్డ్సులో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సినిమా సత్తా చాటింది. దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది విడుదలై ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన శ్రద్ధాకపూర్ మూవీ స్త్రీ-2 ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డ్సులో ఉత్తమ నటీనటులుగా కార్తీక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. చందు ఛాంపియన్ చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా లాపత్తా లేడీస్, ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ అవార్డులు దక్కించుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్ నిలిచారు.






## బాలయ్య - గోపీచంద్ మలినేని మూవీపై క్రేజీ అప్‌డేట్..

నటసింహ నందమూరి బాలకృష్ణ వయసు 60 దాటినా కూడా యాక్షన్ మోడ్‌లో దూసుకెళ్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, తన మరోసారి చాటుకుంటున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ భారీ విజయాన్ని అందుకుంది. ఆ చిత్రానికి సీక్వెల్‌గా అఖండ 2 సిద్ధమవుతుండగా, బాలయ్య %-% బోయపాటి కాంబినేషన్‌లో ఇది నాలుగో సినిమా కావడం విశేషం. ఈ సినిమా డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే, బాలకృష్ణ తదుపరి ప్రాజెక్టు %చీదీఖ% 111 గురించి కొత్త అప్‌డేట్ వెలువడింది. వీర సింహారెడ్డి తర్వాత మళ్లీ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య నటించబోతున్నారు. వృద్ధి సినిమాస్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేస్తూ .. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది రేపు వెల్లడించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "రేపు మధ్యాహ్నం 12:01 గంటలకు చరిత్ర యుద్ధభూమి దాని రాణిని స్వాగతించడానికి సిద్ధంగా ఉంది. సామ్రాజ్యం రేపు ఆమె గంభీరమైన రాకను చూస్తుంది" అని క్యాప్షన్ జోడించారు. పోస్టర్లో బీభత్సమైన యుద్ధభూమి దృశ్యం, వెనుక వరల్డ్ మ్యాప్‌తో కూడిన లుక్ చూపించారు. ఇది చూసి అభిమానులు ఈ సినిమా చారిత్రాత్మక నేపథ్యంతో రూపొందుతోందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే నయనతారను ఈ చిత్రంలో రాణిగా చూడబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, దానిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. రేపటి మధ్యాహ్నం అసలు విషయం తెలిసిపోనుంది. ఎస్. థమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ %చీదీఖ% 111 హిస్టారికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. బాలకృష్ణను మరోసారి ఓ శక్తివంతమైన పాత్రలో చూడబోతున్నామనే ఉత్సాహం అభిమానుల్లో వెల్లివిరుస్తోంది. ఈ సినిమాతో బాలయ్య మరోసారి తనలోని నట విశ్వరూపాన్ని చూపించబోతున్నట్టు అర్థమవుతుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,